ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురు వారం, మార్చి 21, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I I, నంబరు. 1

నందననామ సం. ఫాల్గుణ శు. 9

**THURSDAY, THE 21ST MARCH, 2013**

**NINETEENTH SESSION, VOLUME I I, NO. 1**
**30TH PHALGUN, 1934 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |

| | | |
|---|---|---|
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామనరసింహం |
| | | శ్రీమతి టి. సత్యవేదకుమారి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**గురువారం, మార్చి 21, 2013**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2013, మార్చి 21వ తేది, గురు వారం**

**పంతొమ్మిదవ సమావేశపు ఏడవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

## 1. వాయిదా తీర్మానాల తిరస్కరణ

MR.CHAIRMAN: Today, I have received two adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss about the problems of 'Hamalis', 'Jattu' and 'Mutta' workers working in Government and private sectors in the State, is disallowed.

The second adjournment motion notice given by Sri K.S. Lakshmana Rao Garu regarding the need to discuss about the agitation of cloth merchants against imposing of Value Added Tax on clothes etc. in the State, is disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( స్థానికసంస్థలు ) ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు సుమారు ఆరు లక్షలమందివున్నారు. ఈ 'హమాలీ', 'జట్టు', 'ముఠా' రంగాన్ని షెడ్యూల్డ్ ఎంప్లాయీస్‌గా గుర్తించాలి, కనీస వేతనాలు నిర్ణయించాలని, ఈ రోజు వారు 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని వారు నిర్వహించడం జరుగుతుంది. వీరికి ఏవిధమైన వసతులూ లేవు. వీరు వంద కిలోల బరువులను కూడా మోస్తారు. కనీసం యాభై కిలోల బరువుకన్నా ఎక్కువ బరువును మోయడానికి వీలు లేదని జీ.ఓ. ఉన్నాకూడా, అది అమలు జరగడంలేదు. అందుకనే వీళ్లకు కనీస వేతనాలు నిర్ణయించాలి, వెల్ఫేర్‌బోర్డును ఏర్పాటు చేయాలి, యాభై కిలోలకు పైబడిన బరువును మోయించడం నిషేధించాలి, పని గంటలు, పని భద్రత, గుర్తింపు కార్డులు, పీ.యఫ్., ఈ.ఎస్.ఐ., ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలి, ప్రభుత్వ గోదాములలో పనిచేస్తున్న హమాలీలతో సమానంగా డిపార్టుమెంటు వర్కర్స్/నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రధానమైన డిమాండ్స్ ఉన్నాయి. వీరికి దిక్కులేని పరిస్థితివుంది. ప్రభుత్వం వీరిని గుర్తించడం లేదు. తగిన సౌకర్యాలు కల్పించడం లేదు. అందుకే వారు ఈ రోజు 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.యస్. లక్ష్మణ రావు ( కృష్ణా, గుంటూరు65 ) ః అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా వస్త్రవ్యాపారులు గత పదిరోజులగా ఆందోళనలో ఉన్నారు. ఉద్యమం చేస్తున్నారు. వ్యాట్ ప్రధానంగా వారి డిమాండ్లలో వుంది. ఈ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వస్త్రవ్యాపారులను చర్చలకు పిలవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వ్రాగ్రూప సమాధానాలు.

## హిందూజా విద్యుత్ ప్లాంటు

ప్రశ్న నెం. 6734(11)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, చిగురుపాటి వరప్రసాద్, మెట్టు గోవిందరెడ్డి, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ః-

అ) ప్లాన్‌ల ఆమోదం లేకుండా, భూ వినియోగ మార్పిడి పొందకుండా హిందూజా పవర్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభించిన విషయం వాస్తవమేనా?

ఆ) ఈ ప్లాంట్ కోస్తా క్రమబద్ధీకరణ జోన్ పరిధిలో ఉన్నదా; పర్యావరణ అనుమతిని పొందడం జరిగిందా?

ఇ) సంబంధిత ఛార్జీలు, రుసుములు చెల్లించని నిర్మాణాలపై, అనధీకృత నిర్మాణాలపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు ః( శ్రీ ఎమ్. మహీధర రెడ్డి )

అ) అవునండీ.

ఆ) అవునండీ, భూమిలో కొంత భాగం కోస్తా, క్రమబద్ధీకరణ జన్ (సిఆర్‌జెడ్) పరిధిలో ఉన్నది. హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఎన్‌పిసిఎల్) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నుండి పర్యావరణ సంబంధిత అనుమతిని పొందడం జరిగింది.

ఇ)అనధీకృత నిర్మాణాలను నిలిపివేసి, భూ వినియోగ మార్పిడి కోసం దరఖాస్తును దాఖలు చేయవలసిందిగా వికె పిసిపిఐఆర్ ఎస్ డి ఏ 24-6-2011 తేదీన నోటీసును జారీ చేసింది. అంతేకాక,

విశాఖపట్నం మహానగర మునిసిపలు కార్పొరేషన్ (జివిఎంసి) కూడా హెచ్ఎంసి చట్టంలోని నిబంధనల క్రింద నిర్మాణాలను నిలిపివేయవలసిందిగా నోటీసులను జారీ చేసింది.

2006లో ఉడా బృహత్ ప్రణాళికను మంజూరు చేయడానికి పూర్వం అంటే ; 1999వ సంవత్సరంలో పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం కోసం ఆ భూమిని తమకు కేటాయించినందున భూ వినియోగ మార్పిడి, అభివృద్ధి ఛార్జీల చెల్లింపును మినహాయించాలని కోరుతూ హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఎన్‌పిసిఎల్) అధికారులు ప్రభుత్వాన్ని సంప్రదించారు. హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఎన్‌పిసిఎల్) చేసిన అభ్యర్థన పరిశీలనలో ఉన్నది.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానికసంస్థలు ) ః సార్, హిందూజా ఇంత డెలిబరేట్‌గా మునిసిపల్ కార్పొరేషన్ మరియు హుడా అనుమతులు లేకుండా నిర్మాణం ప్రారంభించింది. దీని తరువాత మరో ప్రశ్న ఉన్నది. హైదరాబాదులో అనధికార కట్టడాలను కూల్చివేత అని సగర్వంగా చెబుతున్నారు. చిన్నచిన్న వాళ్లందరివీ, మధ్యతరగతి వాళ్లవీ కూల్చివేస్తారు. పెద్దవారి కట్టడాలను ఏ మాత్రం అడ్డుకునే పరిస్థితి లేదు. అసలు హిందూజా మీద ప్రభుత్వం యొక్క ఇంట్రస్ట్ ఏమిటి సార్? గతంలోనే ఆంధ్రప్రదేశ్‌కు 100 శాతం విద్యుత్తును ఇస్తామని చెప్పారు. ఆ అగ్రిమెంట్ లాప్స్ అయిపోయింది. తరువాత మర్చంట్ పవర్ ప్లాంట్‌గా కన్వర్ట్ అయినట్లు సభలోనే తెలియచేయడం జరిగింది. వక్ఫ్ బోర్డు తాలూకు భూములను కూడా ఇవ్వడం జరిగింది. రూ.150కోట్ల రూపాయలు చెల్లించవలసిన మాట వాస్తవమా? కొంతమంది సమావేశమై వారితో బేరాలాడారు. అంత అవసరం ఏమిటి? సామాన్య ప్రజలతో ఈ విధంగానే బేరాలాడతారా? వారిని బ్రతిమాలాడవలసిన పనేమిటి? చట్టాన్ని అమలు చేస్తారా, లేదా? నోటీసు కేవలం రూ.50కోట్లకు ఎందుకు ఇచ్చారు? రూ.171కోట్లకు ఇవ్వవలసిన దానిని ఎందుకు ఈ విధంగా చేశారు? 2-8-2011వ తేదీన ఇచ్చిన నోటీసు సంగతి ఏమిటి? ల్యాండ్ యూజ్ కన్వర్షన్ పరిస్థితి ఏమిటి? వారు చెప్పునట్టు మాస్టర్‌ప్లాన్‌కు ముందు మేము ఉన్నాము కాబట్టి, మాకు ఎగ్జంప్షన్స్ ఇవ్వండని వారడిగినంత మాత్రాన వారికి అనుకూలంగా మీరు ఆలోచన చేయడం కరెక్టా? ఎవరికీ లేని మినహాయింపు వారికెందుకు ఇవ్వాలి? విశాఖపట్నం స్టీలు ప్లాంటువారు, ఇతరులు కట్టడం లేదా? ఇస్తే విశాఖపట్నంలోని అన్ని కంపెనీలకూ మినహాయింపు ఇవ్వండి. దానిపై ఒక విధాన నిర్ణయాన్ని చేయండి. అలా కాకుండా ఒకరికి ఇచ్చి మరొకరికి ఇవ్వకపోవడం న్యాయం కాదు.

తరువాత, హిందూజా వారు యాష్ పాండునొకదానిని నిర్మాణించడానికి ప్రతిపాదించారు. దానిని ఒక చోట ప్రతిపాదించి, నిర్మాణాన్ని మరొక చోట చేస్తున్నారు. ఈ రకంగా చేయడానికి వీలులేదని చెబుతూ, అక్కడ ప్రజలందరూకూడా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఈ రోజు వరకు ఏ ఒక్కరూ వెళ్లి దానిని ఆపే ప్రయత్నం ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను, సార్.

*ఉ.10.10*

శ్రీ యం.మహీధర్ రెడ్డి ( కందుకూరు ) ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1122.33 ఎకరాల భూములను 22.3.1999 సంవత్సరంలో హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఇవ్వడం జరిగింది. 2005 సంవత్సరంలో దానికి మాస్టర్ ప్లాన్ రావడం జరిగింది. మాస్టర్ ప్లాన్‌కు ముందే ఈ భూములను కేటాయించడం జరిగింది. దీనికనుగుణంగానే మేము ఎంతమేర నిర్మాణాలు జరుగుతున్నాయో అంతమేరకు లెక్కించి జివియంసికి కట్టవలసిన డబ్బు రూ.51.91 కోట్లను కట్టవలసిందిగా నోటీసులు జారీ చేయడం జరిగింది. అనుమతులు లేకుండా ఏవైతే భవనాలు వారు నిర్మిస్తున్నారో వాటికి పూర్తి స్థాయిలో నోటీసులు ఇవ్వడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ ః 2011 సంవత్సరంలో ఇచ్చారా?

శ్రీ యం.మహీధర్ రెడ్డి ః 2011 సంవత్సరం మే నెలలో వాళ్ళు నిర్మాణాలు మొదలుపెట్టడం జరిగింది. మా దృష్టికి వచ్చిన వెను వెంటనే జివియంసి వారు 28.5.2011 సంవత్సరంనాడు మొదటి నోటీసును జారీ చేయడం జరిగింది. తరువాత బకాయిలకు సంబంధించి చట్ట పరిధిలో వారికి ఇవ్వవలసిన నోటీసును జారీ చేయడం జరిగింది. జివియంసి తనకు రావలసిన పన్నుల విషయంలో కానీ, భవన అనుమతుల ఫీజుల విషయంలో కానీ ఎక్కడా కూడా రాజీపడలేదు. అటువంటి ఆలోచన కూడా మాకు ఎక్కడాలేదు. తు.చ తప్పకుండా మాకు రావలసిన సొమ్మును మేము రాబట్టుకునే ప్రయత్నంలోనే ఉన్నాము. అదేవిధంగా ఉడా(VUDA)కు సంబంధించి land use conversion కోసం రూ.20 కోట్లు కట్టవలసిందిగా ఉడా వారు వారికి నోటీసులు పంపడం జరిగింది. ఈ విషయంలో 2011 సంవత్సరం నుంచి కూడా మేము 40, 45 రోజుల సమయానికి అనుగుణంగా ఇస్తున్నాము. ఇప్పటికే రెండు, మూడు నోటీసులు జారీ చేయడం జరిగింది. అయితే ఈ హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు ప్రభుత్వానికి ఒక ఉత్తరం రాయడం జరిగింది. మేము ఉత్పత్తి చేయబోయే విద్యుత్‌ను నూటికి నూరు శాతం ప్రభుత్వానికి ఇవ్వాలని ఒప్పందము చేసుకున్నాము కాబట్టి ఉడాకు సంబంధించిన కన్వర్షనల్, నాలా చార్జీలకు మినహాయింపు ఇవ్వాలని, అలా కాని పక్షంలో ఆ ఖర్చుల భారం ప్రాజెక్టు నిర్మాణ ఖర్చులపై పడి తద్వారా వినియోగదారునిపై భారం పడే ప్రమాదం ఉందని సూచించి, ఈ విషయమ్మై ప్రభుత్వాన్ని స్పందించమని కోరడం జరిగింది. దీని పూర్వాపరాలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిశీలిస్తుంది. వీరికి ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చిందేమీలేదు. ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ని నూటికినూరు శాతం ప్రభుత్వానికి ఇచ్చేట్లుగా జనవరి, 14వ తారీఖు, 2013వ సంవత్సరంలో లేఖరూపంలో వారు ప్రభుత్వానికి తెలియపరచడం జరిగింది. దీనిమీద ఒక స్పష్టమైన ఆదేశం వచ్చిన వెంటనే తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జి.వి.ఎం.సికి సంబంధించినంతవరకు మాకు రావలసిన, కట్టవలసిన

పన్నులు విషయంలో ఎక్కడా కూడా రాజీ పడే ప్రసక్తే లేదని, అటువంటి ఆలోచన జి.వి.ఎంసికి కూడా లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఆ నిర్మాణాలను ఆపుచేయడానికి చట్టపరంగా చర్యలు ఎందుకు తీసుకోలేదు? నోటీసులు ఇవ్వడం కాదు. నిర్మాణాలు మొదలు పెడితే వాటిని తొలగించాలి. రాష్ట్రంలో అన్నింటినీ మీరు తొలగిస్తున్నారు. వీటిని ఎందుకు చేయలేదు. నామమాత్రంగా నోటీసులు ఇచ్చి వదిలివేశారు. వాటిని ఎందుకు ఆపలేదు. నిర్మాణాలు చేపట్టిన వాటిని ఎందుకు నిర్మూలించలేదు. అలా వదిలి వేసిన అధికారులపై మీరు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో సమాధానం కావాలి.

అలాగే, గతంలో కూడా వారికి స్టాంపు డ్యూటీపై నాలుగున్నర కోట్ల రూపాయలు మినహాయింపు ఇవ్వడం జరిగింది. అసలు ఆ మినహాయింపు దేనికి ఇచ్చారు? దానిని రిఫండు చేయిస్తారా? మర్చంట్ పవర్ ప్లాంట్‌వారు మొత్తం విద్యుత్‌ను ఇస్తామని లెటరు రాశారని అంటున్నారు. కానీ అది సత్యదూరమైన విషయం. ఎందుకంటే దానికి ఎం.ఒ.యు ఉందా. ఉంటే మంత్రిగారిని సభలో పెట్టమనండి. ముఖ్యమంత్రిగారి తరపున గౌరవ మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు మర్చంట్ పవర్ ప్లాంట్ లిస్టుకు సంబంధించిన ఒక స్టేట్‌మెంట్‌ను సభలో పెట్టారు. ఆ లిస్టులో హిందూజా పవర్ ప్లాంట్ పేరు ఉంది. దానిని చర్చించినప్పుడు అది ఇంకా అవలేదని చెప్పారు. హిందూజా పవర్ ప్లాంట్ సంస్థవారు ఏ.పి.జెన్‌కో, ట్రాన్స్‌కో టెండర్లలో పాల్గొని, హయ్యస్ట్ రేటును ప్రతిపాదించడం వల్ల, ఒప్పందం కుదరక వెనక్కు వెళ్ళిపోవడం జరిగింది. ఉత్తరాలను పరిగణలోనికి తీసుకోవడం కాదు. ఎం.ఒ.యుని డీవియేట్ చేశారు. ఎం.ఒ.యుని డీవియేట్ చేసినపుడు మొత్తం భూమిని వెనక్కు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వారు ఉత్పత్తి చేసే మొత్తం విద్యుత్‌ను నూటికి నూరు శాతం ఎన్.టి.సి.పి రేటు ప్రకారం రాష్ట్రానికి ఇవ్వాలనేది మొట్టమొదటి ఒప్పందం. దాని ప్రకారం రెన్యువల్ చేయాలని గతంలో దివంగత ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర రెడ్డిగారు చెప్పారు, తరువాత శ్రీ రోశయ్యగారు చెప్పారు, ఇప్పుడు శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారు కూడా చెపుతున్నారు. మంత్రిగారు సత్యదూరమైన సమాచారాన్ని సభకు ఇస్తున్నారు. ఉత్తరాలు, నోటీసులు కాదు, చట్టప్రకారంగా ఆ నిర్మాణాలమీద ఏ విధమైన చర్యలు తీసుకుంటారు. పరిశీలనలో ఉందని చెపుతున్నారు. ఇంకా పరిశీలనలో ఉందని చెప్పడం ఏమిటి. రిజెక్టు చేస్తున్నామని చెప్పాలి. పరిశీలనలో ఉందని చెప్పడం అంటే, మీరు దానికి సిద్దంగా ఉన్నారని చెప్పడమే, ఒకవేళ అలా చేసే పక్షంలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలన్నింటికీ కూడా ఆ విధంగా మినహాయింపు ఇవ్వండి. దానికి మీరు సిద్ధంగా ఉన్నారా?

**SRI SYED ALTAF HYDER RAZVI** ( Assembly) : Sir, from the beginning itself, this Hinduja Power Plant was started in violation of lot of Rules. It is not just what the Leader of Opposition has pointed out. The land value at which it was given, was nothing. It was given at peanuts. The sale deed was registered

in the year 2008. In that year, it was given at the rate of Rs.2,25,000/- when the Government rate itself was Rs.10 lakhs at that time. The registration value I am saying, not market value. Market value was Rs.40 lakhs. So, the very first violation itself was done then and there. Now, the State was supposed to get the power. For the last 13 or 15 years we are waiting for that power to come here. That has not come. But inspite of all this, all the entire violations in constructions are taking place for so many years. The notice was given in the year 2011. We will celebrate that second anniversary now. After two years, what is the meaning of the notice Sir. Only 15 days are required to give a notice and then to demolish the illegal constructions.

صاحب! غریب لوگوں کے گھروں کو منہدم کر دیا جا رہا ہے۔ یہ ہندوجا کو فائدہ کیوں پہنچایا جا رہا ہے؟ آپ registration value بول رہے ہیں۔ آپ وقف بورڈ کی زمین کے عوض صرف دو لاکھ روپے دے رہے ہیں۔ آپ وقف بورڈ کی زمین کیوں دے رہے ہیں، حکومت کی زمین دیجئے، آپ کیوں وقف بورڈ کی زمین کے پیچھے پڑے ہوئے ہیں؟ 1,122 ایکڑ زمین ان کی دی گئی، لیکن اب بول رہے ہیں کہ لیز پر اور زمین دو۔ یہ کیا ہے صاحب؟ وقف بورڈ آخر کام کرتا یا نہیں کرتا۔

All these violations are taking place. My request to you Sir in this is that, this House should constitute a House Committee and we will go and examine and we will study this matter. Since 15 years the power has not come. What it will come now Sir. It will not come. Let us see, let us go there, let us study this entire matter. We will see how many violations have taken place. This House and the people of Andhra Pradesh must know what is going on.

మిస్టర్ ఛైర్మన్ ః ఇది సప్లిమెంటరీనా, డిస్కషనా !

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, I have highlighted where the violations have taken place. Let the Hon'ble Minister answer them.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) ః అధ్యక్షా! 1992వ సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి కీర్తిశేషులు శ్రీ పి.వి.నరసింహారావు గారు శంకుస్థాపన చేసిన తరువాత, నిర్ధిష్ట కాలపరిమితిలో నిర్మాణాలు చేపట్టనప్పుడు, ఆ స్థలాన్ని వెంటనే ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోలేదు. ఒక లెటరు వ్రాసినంతమాత్రాన చర్యలు తీసుకోవడం మానివేయాలని మన నిబంధనలలో ఏమైనా ఉందా. మీకు హిందూజా మీద ప్రత్యేకమైన ప్రేమ ఏంటి. ఎందుకు వారికి మినహాయింపులు ఇచ్చారు. ఏ నిబంధన క్రింద అక్రమ నిర్మాణాలను కూల్చివేయకుండా అడ్డుకునే నిర్ణయాలు చేశారు. అసలు ఆ నిర్ణయాలు ఎప్పుడు చేశారు? వీరికి మినహాయింపులివ్వాలని పేపర్లు ఏమైనా ఉన్నాయా. అలాగే మన Assurance House Committee ఒక డైరెక్షను ఇచ్చింది. ఆ కమిటీలో చాలా పెద్ద చర్చ జరిగింది. మునిసిపల్ కమీషనర్ దానిని అమలు జరుపుతానన్నారు. ఇంతవరకు ఏమీ చర్యలు లేవు. వీటన్నిటినీ మంత్రిగారు సమర్ధించడం ఎంతవరకు సమంజసమో చెప్పండి.

10.20 a.m.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లీ) ః సార్, కృష్ణారెడ్డిగారు ఛైర్మన్‌గా ఉన్న అస్యూరెన్స్ కమిటీ వెంట వెళ్లి నేను కూడా స్వయంగా చూసి రావడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ః ఇంత పెద్ద సబ్జెక్టు అయినపుడు Why don't you raise this matter under Short Discussion. Krishna Reddy garu, being the Chairman of the Assurance Committee, you should have taken iniatiative with a motion for Short Discussion. Had you done so, I would have appreciated.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః సార్, మీ పరిధిలో, ఉన్న దాంట్లోనే నేను సమ్మప్ చేయడానికి ప్రయత్నం చేస్తాను. 1123 ఎకరాలను దేవడ, పాలవలస గ్రామాలలో సేకరించారు. మేమందరమూ అక్కడికి వెళ్లి చూశాం . హిందూజా పవర్ ప్లాంటు వాళ్లు మొత్తం బుల్డోజ్ చేస్తున్నారు. Violation of norms కు పాల్పడుతున్నారు. మేము అడిగితే, రికార్డులు బాంబేలో ఉన్నాయి, వచ్చి చూసుకోమని చెబుతున్నారు. సిఆర్‌జడ్ నార్మ్స్ వాయిలేట్ అయ్యాయి. గవర్నమెంటుకు రావలసింది తప్పనిసరిగా రావలసిందే . రాష్ట్ర ఎక్స్‌చెక్కర్‌కు రావలసింది రాబట్టాలి. 60శాతం ఫ్యాబ్రికేషన్ వర్క్ జరిగింది. మనకు పవర్ కూడా ముఖ్యమే, సహకరించవలసిందే . కానీ ఎలా బుల్డోజ్ చేశారంటే, నార్మ్స్ లేవు, ప్రొసీజర్ లేదు, రూల్స్ లేవు. అందులో నియమ, నిబంధనల ఉల్లంఘన జరిగింది. మేము స్వయంగా చూశాం . రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంటుకి అనుగుణంగా, హిందూజా పవర్ ప్లాంటులో ఉత్పత్తి అయ్యే నూరు శాతం విద్యుత్ రాష్ట్రానికి వచ్చే రకంగా చర్యలు తీసుకోండి. అందులో వాయిలేషన్స్ జరిగాయి . రూ.171కోట్లు రావాలి. అక్కడ కమిషనర్ కూడా ఒప్పుకున్నారు. అందరూ కూడా ఒప్పుకున్నారు. హిందూజా అయినా ఎవరైనా చట్టం ముందు అందరూ సమానమే . వాయిలేషన్స్ జరిగిన నేపథ్యంలో – చీఫ్ మినిష్టర్ లెవల్‌లో, చీఫ్ సెక్రటరీ లెవెల్‌లో సమావేశం ఏర్పాటు చేసి, ఆ కంపెనీ ప్రతినిధులను పిలిపించి దీన్ని తొందరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి, నిబంధనలను ఎందుకు ఉల్లంఘించారో చెప్పమనండి. చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుంది. అక్రమాలు జరిగాయి. ఎంప్లాయిమెంటు గురించి అడిగితే – డెయిలీ లేబర్‌ను ఎంప్లాయిమెంటు క్రింద చూపిస్తున్నారు. అక్కడ కేరళ వ్యక్తి వైస్ ప్రెసిడెంటుగా ఉన్నారు. అగ్రిమెంటు ప్రకారం ఎంప్లాయిమెంటు ప్రొవైడ్ చేయాలి కదా, ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారంటే, రోజువారీ కూలీలను ఎంప్లాయిమెంటు క్రింద చూపిస్తున్నారు. అక్కడ గ్రీనరీ డెవలప్ చేయాలి కానీ ఒక్క మొక్క వేయలేదు. ఇలాంటి వాయిలేషన్స్ వున్నాయి, అందులో వాస్తవికత ఉంది. Importance of power ను దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నాను, నేను వేరే రకంగా మాట్లాడడం లేదు, పవర్ ఉత్పత్తికి ఎంకరేజ్ చేయవలసిందే. కానీ మా ఇష్టం వచ్చినట్లు వాయిలేట్ చేస్తామంటే సబబు కాదు. రాష్ట్ర ప్రభుత్వానికి కట్టవలసింది కట్టాలి. మాట్లాడితే ప్రైమ్ మినిష్టర్ ఆఫీసు చూపించడం కాదు. రాష్ట్ర ప్రభుత్వానికి రావలసింది ఖచ్చితంగా రావలసిందే. విశాఖపట్నం మున్సిపల్

కార్పోరేషన్‌కు సంబంధించిన బకాయిలు వెంటనే కట్టాలి. గౌరవ మంత్రిగారు చొరవ తీసుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు హిందూజా కంపెనీ ప్రతినిధులను పిలిపించి ఈ అంశాలన్నింటిపై మాట్లాడాలని ఈ సందర్భంగా మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్‌ః సుధాకర్ రెడ్డి గారూ, నేడు మీ పుట్టిన రోజు, మీకు సభ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః థ్యాంక్యూ వెరీ మచ్ సార్.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి (స్థానికసంస్థలు) ః సార్, అస్యూరెన్స్ కమిటీ తరపున హిందూజా ప్లాంటును సందర్శించడం జరిగింది. మంత్రిగారు చెప్పిన విషయాలు సందర్భాన్ని మించిపోయినట్లుగా కనబడుతున్నాయి. అక్కడి వాస్తవ పరిస్థితులు ఏమంటే, కన్‌స్ట్రక్షన్ మొత్తం పూర్తి అయిపోయింది, కన్‌స్ట్రక్షన్ పూర్తి గాకుండా ఉండలేదు. కానీ అక్కడ అధికారులు ఎవ్వరూ కూడా దీనిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేరనేది కమిటీకి అర్ధమైంది. 1999కి పూర్వం మేము ల్యాండ్ తీసుకున్నామంటే, అప్పటికి వాళ్లు కార్యక్రమాలు నిర్వహించి వుంటే, స్థల మార్పిడి అన్నది వర్తిస్తుందని చట్ట ప్రకారం తెలుస్తోంది. వాయిలేషన్స్ అన్నీ తెలుసు కాబట్టి, కన్‌స్ట్రక్షన్ పూర్తి అయింది కాబట్టి, మినిష్టర్‌గారు చర్యలు తీసుకుని గవర్నమెంటుకు రావలసిన బకాయిలను రాబట్టవలసిందిగా కోరుతున్నాను. కమిటీలో వాళ్లు ఒప్పుకున్నారు. మేము రికార్డులు అడిగితే బాంబేలో ఉన్నాయని చెబుతున్నారు. మీరు సరైన పద్ధతుల్లో తీసుకు రాకుండా వాళ్లను ఇప్పుడు ఉపేక్షించినట్లయితే గవర్నమెంటు బకాయిలు చెల్లించే పరిస్థితి వాళ్లలో కనిపించడం లేదు.

శ్రీ యం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, నేను మొదట చెప్పినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు 1122.38 ఎకరాలను కేటాయించడం జరిగింది. దీనికి మొదట్లో రూ.175కోట్లు మేము డిమాండు చేయడం జరిగింది. తర్వాత ఇది సిఆర్‌జడ్ జోన్-3 క్రింద ఉందని, ఆ జోను క్రింద వున్న భూమిని మినహాయించి 333 ఎకరాలకు మేము ప్లాన్ లిమిట్ చేయించడం జరిగింది. దీనికి సంబంధించిన డిమాండు రూ.51.91 కోట్లుగా నిర్ధారించడం జరిగింది. అంతే గానీ ఎక్కడా కూడా దాన్ని తగ్గించే కార్యక్రమం, ఇతరత్రా కార్యక్రమాలు, లేకపోతే వాళ్లకు మేలు చేసే కార్యక్రమాలు జరగలేదని చెప్పడానికి ఈ విషయాలను సంపూర్ణంగా సభ ముందు పెడుతున్నాను.

తక్కువ ధరకు భూమిని కేటాయించారు, స్టాంపు డ్యూటీ ఎగ్జంప్షన్ ఇచ్చారనే తదితర విషయాలను సభ్యులు లేవనెత్తారు. ఇది మా డిపార్టుమెంటు పరిధిలో లేని విషయం . దానికి సంబంధించిన సమాచారం మా దగ్గర లేదు.

MR. CHAIRMAN: Why do'nt you have a meeting with the concerned including Minsiter for Stamps & Registration?

శ్రీ యం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, కొన్ని విషయాలు నేను సభ ముందు పెట్టిన తర్వాత తమరు చేసిన సూచనను కూడా పరిగణనలోకి తీసుకుని ఏ రకంగా సమావేశం నిర్వహించాలో పరిశీలిస్తాం . హిందూజా ప్రాజెక్టుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంటు శాఖ ఎక్కడా ఎలాంటి exemptions ఇవ్వడం జరగడం లేదు. వాళ్లు మాకు ఏవైతే చట్ట ప్రకారం కట్టవలసిన బకాయిలున్నాయో, ఖచ్చితంగా వాళ్ల దగ్గర నుంచి వాటిని వసూలు చేయడం జరుగుతుంది. పవర్ కు సంబంధించి మంత్రిగారు సత్యదూరమైన విషయాలు చెబుతున్నారని గౌరవ సభ్యులు అంటున్నారు. Recorded గా ఉన్న విషయాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 1992లో Power Purchase Agreement లోనే 100% పవర్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేలా అందులో రూపొందించడం జరిగింది. మధ్యలో హిందూజా కొంత పవర్‌ను బయట అమ్ముకోవడానికి పర్మిషన్ అడిగినప్పుడు, అగ్రిమెంటు షరతులకు లోబడి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించడం జరిగింది. తద్వారా హిందూజా వాళ్లు తమ ప్లాంటులో ఉత్పత్తి అయిన 100శాతం పవర్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావుః అగ్రిమెంటు అయిందా?

శ్రీ యం. మహీధర్ రెడ్డిః ఒప్పుకున్నట్లుగా ఉన్న పత్రాలను బట్టి చెబుతున్నాను. నేను చూసే డిపార్టుమెంటు కాదు కాబట్టి వాళ్లు ఒప్పుకున్నట్లుగా నా దగ్గర recorded గా లెటర్స్ ఉన్నాయి కాబట్టి, చీఫ్ సెక్రటరీ, ఎనర్జీ సెక్రటరీ లెటర్స్ ఉన్నాయి కాబట్టి చెబుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాష్ట్రానికి పవర్ చాలా అవసరం ఉంది కాబట్టి, ప్రభుత్వానికి వాళ్లు చేసిన విజ్ఞప్తి పరిశీలనలో ఉంది కాబట్టి మేము త్వరపడి చర్యలు తీసుకునే విధంగా ముందుకు పోతే, ఈ రాష్ట్ర పరిస్థితులను కూడా మనమందరమూ దృష్టిలో పెట్టుకోవాలి. అందుకని మేము వారికి నోటీసులు ఇస్తూ, ఈ సభ ముందు చెబుతున్నాను, ఖచ్చితంగా మాకు రావలసిన డబ్బులను వసూలు చేసుకోవడంలో ఎక్కడా కూడా నిర్లక్ష్య ధోరణి మేము ప్రదర్శించం .

10.30am

హిందూజా నిర్మించే బిల్డింగ్ పర్మిషన్లకు సంబంధించి మరియు డెవలప్‌మెంట్ ఛార్జీల రూపంలో ప్రభుత్వానికి రావలసిన బకాయలన్నింటిని కచ్చితంగా వసూలు చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం

చివరి క్వార్టర్‌లోనే ఒక 500 మె.వా విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్టంలో నెలకొని ఉన్న విద్యుత్తు కొరతను దృష్టిలో పెట్టుకొని అక్రమ నిర్మాణాలపై, బకాయిల గురించి నోటీసులు మాత్రం ఇవ్వడం జరిగింది. అంతేకాని, ఇక్కడ హిందూజా ఎంత పెద్దవాడనేది ప్రశ్న కాదు. హిందూజా మీద జివీఎంసి విధులను సక్రమంగా నిర్వరించే విధంగానే మా విధానం ఉంటుందని తమ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

ఆలాగే, సీఆర్‌జడ్‌లో ఉన్న భూమిలో ఎలాంటి కట్టడాలను చేపట్టబోమని తెలుపుతూ హిందూజా వాళ్లు లెటర్ వ్రాసారు. వాళ్లు సబ్మిట్ చేసిన రివైజ్డ్ ప్లాన్ ప్రకారమే బిల్డింగుల ఫీజులను నిర్ధారించడం జరిగింది. అందువల్లనే, గతంలో 1122 ఎకరాల 38 సెంట్ల భూమిని రూ.175కోట్లకు ఇచ్చిన దానిని తరువాత వారు కుదించుకొన్న ప్లాన్ ప్రకారం 333 ఎకరాలకు సంబంధించి సబ్మిట్ చేసిన దానికి రూ.51.9కోట్లగా నిర్ధారించడం జరిగిందని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, అనుమతులు లేని నిర్మాణాల గురించి చెప్పమనండి?

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, అనుమతులు లేని నిర్మాణాలకు సంబంధించి చట్ట ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగింది. వెనువెంటనే విద్యుత్తును ఉత్పత్తి చేసే ఒక ప్రాజెక్టును నిలుపుదల చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నందున ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తాము ఉత్పత్తి చేసే విద్యుత్తు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తామని చెప్పి హిందూజా కంపెనీ ముందుకు రావడం జరిగింది. అంటే.. ముందుగా చేసుకున్న ఒప్పందాన్ని నూటికి నూరు శాతం అమలు పరుస్తామని ముందుకు వచ్చినందున, రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు కొరతను దృష్టిలో పెట్టుకొని, వెనువెంటనే ఆ కార్యక్రమాల కోసం ప్రభుత్వం ముందుకు పోకుండా ఉండడం మనేది వాస్తవమే. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆగిన కార్యక్రమమే కాని మరొకటి కాదు. ఫీజుల రూపంలో ప్రభుత్వానికి రావలసిన మొత్తాన్ని కచ్చితంగా వసూలు చేయడం జరుగుతుందని మరొకసారి గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. హిందూజాతో జీవిఎంసీకి కాని, ఉడాకు కాని ఏ రకమైన అవగాహన కాని, లోపాయికారితనం కాని లేదు. రాష్ట్ర ప్రభుత్వంలో వారు పెట్టుకున్న అభ్యర్ధన పరిశీలన దశలో ఉంది కాబట్టి, ఆ అభ్యర్ధను పరిశీలించిన తరువాత ప్రభుత్వం తీసుకునే విధి, విధానాలకు అనుగుణంగా ఆ యొక్క నిర్మాణాల విషయంలో మా చర్యలను ఉధృతం చేస్తామని కూడా తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానం చాలా అసంజమసంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులలో ఉంది కాబట్టి ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేస్తున్నా చూస్తూ కూర్చుంటామంటే అది ప్రభుత్వ విధానం అవుతుందా? దీనిమీద రెవెన్యూ, వక్ఫ్ బోర్డు, ఎనర్జీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలతో మీటింగ్ పెట్టాలని మీరు నిర్ణయాన్ని ప్రకటిస్తే మేము సంతోషిస్తాం. లేదంటే ఈ సమాధానాన్ని మాత్రం మేము అంగీకరించం. హామీల సమితి తీసుకున్న నిర్ణయాలను కూడా ఖాతరు చేయడం లేదు.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః అధ్యక్షా, అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోవడమనేది ఇక్కడ జరగలేదు. వాళ్లు మాకు సబ్మిట్ చేసిన ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటికి సంబంధించి మేము డిమాండ్ రెయిజ్ చేశాం. ఆ డిమాండ్లకు సంబంధించి తీసుకోవలసిన చర్యలకు సంబంధించిన విషయాలను సభ దృష్టికి తీసుకువచ్చాను కాని, మేము చూస్తూ ఊరుకున్నామని కాని, చర్యలను తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమయిందని అనడం కరెక్ట్ కాదు. వారు చేసుకున్న విజ్ఞప్తి ప్రభుత్వ పరిశీలనలో ఉంది కాబట్టి తాత్కాలికంగా ఆగామనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చాను. వారు ఉత్పత్తి చేసే విద్యుత్తు మొత్తాన్ని తిరిగి రాష్ట్ర ప్రభుతానికి ఇచ్చే ప్రతిపాదన జరుగుతుంది కాబట్టి ఆ యొక్క ప్రతిపాదన పూర్తయిన వెనువెంటనే మేము మా చర్యలను చేపడతాం. రాష్ట్ర ప్రయోజనాలను కూడా ఇక్కడ దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అంతమాత్రం చేత ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని కోల్పోతామని ఎక్కడా చెప్పలేదు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం అణా, పైసలతో సహా వసూలు చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన తరువాతనే నిర్మాణాలు చేపట్టాలి కదా. దీనిపై చర్చ చేపట్టాలి.

MR. CHAIRMAN: I know the importance that is why I can't allow.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మంత్రి గారు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను, ప్రభుత్వ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడడం లేదు. కేవలం హిందూజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నారు. కనీసం చర్యలు తీసుకుంటామని చెప్పలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అలాంటప్పుడు మిగతా వాటిని కూల్చడానికి ఈ ప్రభుత్వానికి ఏమి హక్కు ఉంటుంది? ఆ ఒక్క దానిని ఎందుకు కూల్చరు? కేవలం నోటీసులిచ్చి వదిలేస్తారా?

మిస్టర్ ఛైర్మన్ ః (శ్రీ ఎం. మహీధర్ రెడ్డి గారిని ఉద్దేశించి..) అక్రమాలుంటే తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. They are bound to do according to the rule of law.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, అక్రమాలపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని చెప్పాం. కాకపోతే, ప్రతిపక్ష సభ్యులు అంటున్నట్లు హిందూజా కంపెనీకి కొమ్ము కాయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి కాని, మా శాఖకు కాని లేదు. విద్యుత్తు లేదని మనం ఒక ప్రక్క గగ్గోలు పెడుతున్న పరిస్థితులలో, within the stipulated periodలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దీనికేమీ సంవత్సరాల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ నిర్ణయం కూడా త్వరలోనే రాబోతుంది. ఇప్పటికే చట్టబద్ధంగా ఇవ్వవలసిన రెండు, మూడు నోటీసులను హిందూజాకు ఇవ్వడం జరిగింది. హిందూజా నుండి ఫీజుల రూపంలో ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వసూలు చేసుకోవడంలో కాని, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో కాని వెనుకాడబోమనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఎక్కడైనా ఒప్పందాన్ని ఉల్లంఘించడం జరిగిందా, లేటెస్ట్ ప్రోగ్రెస్ ఏమిటనే దాని మీద ఒక రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. విద్యుత్తు అనేది చాలా ముఖ్యమైన అంశమని మనందరికీ తెలుసు. అదే సమయంలో, ఉల్లంఘన ఎక్కడ జరిగిందనే విషయాన్ని తెలుసుకోవడానికి మీ లెవల్లో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని పెట్టి రెవ్యూ చేయండి . ఎంత వసూలు చేశారు, ఎంత రావాలనే దాని మీద మీరు రెవ్యూ చేస్తే వాళ్లకు భయం, భక్తి ఉంటాయి. మేము ప్రశ్న అడగడంలో కూడా అర్థం అదే. అస్యూరెన్స్ కమిటీ ఉద్దేశ్యం కూడా అదే. ప్రజల పక్షాన ఉన్న ప్రభుత్వానికి ఏమీ దాచుకోవాల్సిన అవసరం లేదు. వెంటనే హిందూజా యాజమాన్యాన్ని పిలిపించి ఒప్పందంపై రెవ్యూ చేయాలని ముఖ్యమంత్రి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా, మంత్రి గారి ద్వారా అపీల్ చేస్తున్నాము. తాజా పరిస్థితి ఏమిటీ, ఒప్పందం ప్రకారం లోపాలు ఎక్కడ జరిగాయనే విషయాలపై రెవ్యూ చేసి రావలసిన బకాయిలను వసూలు చేయమనండి.

MR. CHAIRMAN: We will have a meeting on this issue. Hon'ble Minister has also agreed to have a meeting.

(అంతరాయం)

(హిందూజాను ఈ ప్రభుత్వం సపోర్ట్ చేస్తుందంటూ తెలుగుదేశం, పిడిఎఫ్ సభ్యులు తమ, తమ స్థానాలలో నిలబడి నినాదాలు చేస్తూ, చర్చ జరపాలంటూ కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పటికే 40 నిమిషాలు అయింది. It is a Question Hour and I have allowed 40 minutes. Hon'ble Minister has also agreed to have a meeting. ఇప్పుడే డిసైడ్ చేస్తారా? దయచేసి అందరూ కూర్చోండి.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, శాసన మండలి కన్నా హిందూజా పవర్‌ఫుల్ అయిందా?

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర్ గారూ.. ఆ మాట ఎవరన్నారు? మీరే పవర్‌ఫుల్. దయచేసి అందరూ కూర్చోండి. వీరభద్రరావు గారు చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మంత్రి గారు తమ శాఖకు సంబంధించినంతవరకు సమాధానం చెబితే బాగుంటుంది. వాళ్లు ఉత్పత్తి చేసే విద్యుత్తునంతటిని రాష్ట్రానికి ఇచ్చేస్తామని లెటర్ వ్రాసారని చెబుతున్నారు. ఇంతకు ముందు రిజిస్ట్రేషన్ గురించి అడిగితే మా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది కాదని మంత్రి గారు అన్నారు. కాని, పవర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి మాత్రం as if he is authenticated person అన్నట్లు మంత్రి గారు మాట్లాడుతున్నారు. దానిలో ఎంఓయూ ఉన్నదా అని అడిగితే తెలియదంటున్నారు. He should know everything. ఎంఓయూ చూపించిన తరువాత ఫలానా మినహాయింపులు ఇవ్వదలచుకున్నామని చెప్పమనండి. ఎంఓయూ లేకుండా కేవలం వాళ్లు వ్రాసిన ఉత్తరం మీద ఆధారపడి ఊరుకున్నాం, కాళ్లు, చేతులు తేలేశాం, అందుకే మేము మాట్లాడడం లేదని అంటున్నారు. Is it a Government?

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్రరావు గారూ.. మంత్రి గారు మీటింగ్ గురించి సజెస్ట్ చేశారు. ఆ సమావేశంలో పరిశీలిద్దామని అన్నారు. ఇంకా అంతకన్నా క్వశ్చన్ అవర్‌లో ఏమి చెబుతారు?

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఎనర్జీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇంకా దీనితో సంబంధం ఉన్న ఇతర శాఖలతో ఈ నెల 26 వ తేదీలోపు ఒక సమావేశాన్ని పెట్టండి.

MR. CHAIRMAN: Definitely we will have a meeting on this issue.

ప్రశ్న నెం. 6701

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 26.11.2012 వ తేదీన శేరిలింగంపల్లిలోని అంజయ్యనగర్, సిద్ధిక్ నగర్‌లలో 23 అక్రమ కట్టడాలను జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, హైదరాబాదులోని ఇతర ప్రాంతాలలో గుర్తించిన అక్రమ కట్టడాల సంఖ్య ఎంత?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

గౌరవ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)ః

అ) అవునండీ.

ఆ) గత ఒక సంవత్సర కాలంలో అనధీకృతంగా నిర్మించిన, మంజూరైన ప్లాన్లను అతిక్రమించిన 877 కట్టడాలను జిహెచ్ఎంసి గుర్తించింది.

ఇ) జిహెచ్ఎంసి 295 అక్రమ కట్టడాలను కూల్చివేసి, 141 కట్టడాలకు సంబంధించి క్రిమినల్ కేసులను దాఖలు చేయడం జరిగింది. మిగిలిన 441 కట్టడాల విషయంలో గౌరవ కోర్టులు జారీచేసిన మధ్యంతర / స్టే ఉత్తరువులు అమలులో ఉన్నాయి. కోర్టులు జారీచేసిన మధ్యంతర / స్టే ఉత్తరువులను ఉపసంహరించే అంశాన్ని జిహెచ్ఎంసి పరిశీలిస్తున్నది. అనధీకృత కట్టడాలకు సంబంధించిన కేసులను ఎదుర్కోవడానికి పట్టణ ప్రణాళిక ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని

జిహెచ్ఎంసి ప్రతిపాదించింది. ఆ విధంగా, అనధీకృత కట్టడాలపై సత్వర చర్య తీసుకోవడానికి వీలవుతుంది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు (స్థానికసంస్థలు) : అధ్యక్షా, నగరంలోని అంజయ్య నగర్, సిద్దికీ నగర్లలో నివసించే వారిలో చాలామంది మధ్యతరగతికి చెందిన చిరుద్యోగులున్నారు. అసలు హైదరాబాదులో ఇల్లీగల్ స్ట్రక్చర్స్ రావడానికి కారణం మునిసిపల్ కార్పోరేషన్ వారే. టౌన్‌ప్లానింగ్ విభాగం మరియు బిల్డర్లు ఒక అండర్‌స్టాండింగ్‌తో పనిచేయడం జరుగుతోంది. నోటీసు ఇచ్చేది టౌన్‌ప్లానింగ్ విభాగమే. మరల స్టే ఇచ్చేది కూడా టౌన్‌ప్లానింగ్ విభాగమే. బిల్డర్ ఆ బిల్డింగును పూర్తిగా నిర్మించేవరకూ టౌన్‌ప్లానింగు అధికారులు పరిశీలనకు అక్కడకు వెళ్లరు. మొత్తం బిల్డింగు నిర్మాణం పూర్తయి బిల్డరు అమ్ముకున్న తరువాత కథ మొదలవుతుంది. అభంశుభం తెలియని మధ్యతరగతికి చెందిన వారు ఎక్కడ నుంచో డబ్బును అప్పుగా తెచ్చుకుని, ఆ బిల్డింగును కొన్న తర్వాత, గృహప్రవేశం చేసుకున్న కొద్ది రోజులలోనే ఆ బిల్డింగును డిమాలిష్ చేయాలని ఒక నోటీసు వస్తుంది. ఇది మరీ అన్యాయం?

గ్రేటర్ హైదరాబాదు 660 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంది. ఇంత పెద్ద ఏరియాలో, టౌన్‌ప్లానింగు విభాగంలో కనీసం 70 మంది సిబ్బంది కూడా లేరు. ఇల్లీగల్ అని పూర్తి చేసిన బిల్డింగులను డిమాలిష్ చేసే బదులు దానిని క్రమబద్దీకరిస్తే ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది. అక్రమ నిర్మాణం చేసిన బిల్డర్ పైన భారీ పెనాల్టీ వేయమనండి. కొన్న వారికి ఏదైనా కొంత రిలాక్సేషన్ ఇవ్వమనండి. లేదంటే, నియమనిబంధనలపై సడలింపునయినా ఇచ్చేలా చూడమనండి. రిలాక్సేషన్ ఇవ్వకుండా డిమాలిషన్ చేస్తే ఎలా?

శ్రీ కనుకుల జనార్థన్‌రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, మహీధర్ రెడ్డి గారు మునిసిపల్ మంత్రిగా బాధ్యతలను చేపట్టాక గ్రేటర్ హైదరాబాదు చాలా అభివృద్ధి చెందింది. వారిచ్చిన సమాధానం చూస్తే, 877 కట్టడాలు కాదు, కనీసం కొన్ని వేల సంఖ్యలో ప్లాన్లను అతిక్రమించిన కట్టడాలు నగరంలో ఉన్నాయి. కాదనడం లేదు. సర్కిల్ వారీగా ప్లాన్లను అతిక్రమించిన కట్టడాలున్నాయి ఎన్ని ఉన్నాయి? నిర్మాణాలు పూర్తయ్యేదాకా జిహెచ్ఎంసి సిబ్బంది ఏమి చేస్తున్నారు? మామూలు గుడిసెలున్నచోట బుల్‌డౌజర్లతో మన ప్రభుత్వం కూల్చడం నిన్ననే టెలివిజన్లలో చూశాము. పూర్తిగా నిర్మాణాలు పూర్తయ్యేదాకా టౌన్ ప్లానింగ్ విభాగం వారు వేచియున్నారు. అక్రమ నిర్మాణాలు రావడానికి కారణం ఒక విధంగా ప్రభుత్వమే. పూర్తిగా నిర్మించిన తరువాత వాటిని కూల్చడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలను మరల ఖర్చు చేస్తోంది. నిర్మాణం పూర్తి చేసిన వాటిని రెగ్యులరైజ్ చేసి, మరల భవిష్యత్తులో అటువంటివి రాకుండా తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్.ప్రభాకరరావు గారు చెప్పినట్లు.. బ్యాంకులు, ప్రభుత్వం నుండే కాక ఇంకా ఎన్నో విధాలుగా డబ్బును అప్పుగా తీసుకుని వచ్చి కొనుగోలు చేసిన

మధ్యతరగతివారు ఎంతో నష్టపోవడం జరుగుతోంది. అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఏరియాకు చెందిన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకున్న తర్వాత మాత్రమే మిగిలిన చర్యలను చేపట్టాలి. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. నిన్నగాక మొన్న ఎమ్.ఎల్.ఏ.క్వార్టర్స్ వద్ద ఒక భవనాన్ని రూ. 40 లక్షలు పెట్టి కూలగొట్టడం జరిగింది. వాటిని కూల్చడం కంటే పేద, మధ్యతరగతి ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా వాటిని రెగ్యులరైజ్ చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావుగారు, శ్రీ కనుకుల జనార్ధన్‌రెడ్డిగారు అక్రమ కట్టడాల గురించి, ఇల్లీగల్ స్ట్రక్చర్స్ గురించి కొన్ని సూచనలు చేశారు. వారు చెప్పిన సూచనలన్నీ పరిగణనలోకి తీసుకుని, ఏ రకమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందనే దాని మీద ఒక ఆలోచన చేసి, వారి సలహాలను కూడా పరిగణలోకి తీసుకొని న్యాయం చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ దృష్టిని సారిస్తుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే, మొదటి సమాధానానికి, రెండవ సమాధానానికి చాలా తేడా ఉంది. కోటీశ్వరుల జోలికి మేము వెళ్లం. సామాన్యులను దంచి పారేస్తామని చాలా ధైర్యంగా చెబుతున్నందుకు మంత్రి గారిని నేను అభినందిస్తున్నాను.

(సభలో నవ్వులు)

ప్రశ్న నెం. 6701

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, ఎం.ఎల్.సీ.,

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) తూర్పు గోదావరి జిల్లాలోని సాగునీటి శాఖకు చెందిన భూములను కౌలుకు ఇచ్చిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వారి నుండి వసూలు చేస్తున్న కౌలు మొత్తంతోపాటు కౌలుకు ఇచ్చిన భూముల వివరాలేమిటి;

ఇ) లే-అవుట్లను పొందిన తరువాత ఈ భూములను చట్టవిరుద్ధంగా అమ్మివేసిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఈ) అయితే, ఆ విషయంలో బాధ్యులైన వారిపై తీసుకున్న చర్య వివరాలేమిటి;

ఉ) అట్టి సంఘటనలను నివారించడానికి, సాగునీరు, రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయం తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి?

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి)

అ) మరియు ఆ) : అవునండీ, ఒక వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) అవునండీ.

ఈ) సదరు స్థలం నుండి అనధీకృత ఆక్రమణదారులను ఖాళీ చేయించి, పహారాలను ఏర్పాటు చేయడమైంది.

ఉ) సాగునీటి శాఖ భూములను కాపాడడానికి, సాగునీరు, రెవెన్యూ శాఖల అధికారుల మధ్య అవసరమైన సమన్వయం ఉండేలా చూడడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటున్నది.

### శాసనపరిషత్తు ప్రశ్న నెం. 6701 లోని ఎ & బి ఖండానికి సమాధానం

| వరుస సంఖ్య | డివిజన్ పేరు | లభ్యంగా వున్న భూమి విస్తీర్ణం మొత్తం | కౌలుకు ఇచ్చిన భూమి విస్తీర్ణం | వసూలు చేసిన కౌలు మొత్తం | కౌలుదార్ల వివరాలు |
|---|---|---|---|---|---|
| 1 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వై ఆర్ సి డివిజన్, యేలేశ్వరం | 59.97 ఎకరాలు. | 11.41 ఎకరాలు. | సంవత్సరానికి రూ.61,620 | 30 సంవత్సరాలకుగాను 1-9-1999 తేదిగల ఐ & సిఎడి ( పిడబ్ల్యు ) శాఖ జి.ఓ.ఎంఎస్. నెం. 123 ప్రకారం మెసర్స్ మణిహంస విద్యుత్ ప్రాజెక్టు లిమిటెడ్. |
| 2 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వై ఐ డివిజన్, పెద్దాపురం | ఏమీ లేదు | ఏమీ లేదు | ఏమీ లేదు | ఏమీ లేదు |
| 3 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి.సి. డివిజన్, ధవళేశ్వరం | 54.63 ఎకరాలు. | ఎకరాలు 0.09 సెంట్లు | సంవత్సరానికి రూ.1,000 | పి. గంగవరం గ్రామంలోని 0.09 సెంట్ల విస్తీర్ణాన్ని 20-9-2009 నుండి 28-9-2014 వరకు గల కాలానికి దేవాలయ సేవా సమితికి 5 సంవత్సరాల కోసం కౌలుకు ఇవ్వడమయింది. |
| 4 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డ్రైనేజి డివిజన్, కాకినాడ | ఏమీ లేదు | ఏమీ లేదు | ఏమీ లేదు | ఏమీ లేదు |
| 5 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్.ఎం.ఐ. డివిజన్, ఆర్.సి.వరం | ఏమీ లేదు | ఏమీ లేదు | ఏమీ లేదు | ఏమీ లేదు |
| 6 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి.ఇ. డివిజన్, ధవళేశ్వరం | 31.959 ఎకరాలు. | 565 చదరపు మీటర్లు (లేదా) 0.139 సెంట్లు. | సంవత్సరానికి రూ.6,000 | పంప్ హౌజ్ నిర్మాణానికి కడియంలోని ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్ కు 80 చదరపు మీటర్ల భూమిని కౌలుకు ఇవ్వడమయింది. పంప్ హౌజ్ నిర్మాణానికి జేగురుపాడులోని జివికె ఇండస్ట్రీస్ కు 485 చదరపు మీటర్ల భూమిని కౌలుకు ఇవ్వడమయింది. |

-2-

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి.హెచ్. డివిజన్, ధవళేశ్వరం | 23.456 ఎకరాలు ( లభ్యంగా వున్న మొత్తం భూమి విస్తీర్ణాన్ని రెవిన్యూ అధికారుల నుండి అందిన వెంటనే సమర్పించడమవుతుంది.) | 7.656 ఎకరాలు | సంవత్సరానికి రూ.11,188 | ఎ.జి.ఎల్.బి. పై ఎస్ ఎ సి బ్యారేజి ఎగువ ప్రవాహం పై<br>(1) తూర్పుగోదావరి జిల్లాలోని జేగురుపాడు గ్రామంలోని జివికె ఇండస్ట్రీస్ కు 25-1-96 నుండి 24-1-2026 వరకు గల 30 సంవత్సరాలకు 1126. 25 చదరపు మీటర్లు ( 0.27 ఎకరాలు ) విస్తీర్ణాన్ని కౌలుకు ఇవ్వడమయింది.<br>(2) తూర్పుగోదావరి జిల్లా, వేమగిరి గ్రామంలోని జిఎంఆర్ వేమగిరి పవర్ జనరేషన్ లిమిటెడ్ కు 12-4-99 నుండి 11-4-2009 వరకు గల 30 సంవత్సరాలకు 1200 చదరపు మీటర్లు ( 0.296 ఎకరాలు ) విస్తీర్ణాన్ని కౌలుకు ఇవ్వడమయింది.<br>(3) ధవళేశ్వరంలోని సర్వజ్ఞ ట్రస్టుకు 7.09 ఎకరాల విస్తీర్ణాన్ని కౌలుకు ఇవ్వడమయింది. 0.049 ఎకరాల విస్తీర్ణాన్ని రాజమండ్రికి చెందిన శ్రీ బాస్కర్ రావుకు కౌలుకు ఇవ్వడమయింది. |
| | మొత్తం | 170.015 ఎకరాలు | 19.295 ఎకరాలు | రూ. 79,808 | |

పి. సుదర్శన్ రెడ్డి,

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి.

శ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల (అసెంబ్లీ) : అధ్యక్షా, చాలా కాలం నుండి సాగునీటి శాఖ, రెవెన్యూ శాఖల సరైన సమన్వయం లేకపోవడం వల్ల కోస్తా ప్రాంతంలోని అనేక జిల్లాలలో ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో సాగునీటి భూమిని వివిధ రకాలైన పనుల కోసం అనుమతులు తీసుకొని, తరువాత వాటిని లే-అవుట్లుగా చేసి అక్రమంగా అమ్మడం పరిపాటి అయిపోయింది. ఈ ప్రశ్న సభలో రాకముందే

ఇదే విషయమై మంత్రి గారితో నేను బయటకూడా మాట్లాడడం జరిగింది. అయితే, దీని మీద రెవెన్యూ, సాగునీటి శాఖల సమన్వయంతో ఒక ప్రత్యేకమైన టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయకపోతే చాలా ప్రాంతాలు అన్యాక్రాంతమైపోతాయి. ఏదో కారణం చెబుతూ సాగు భూమిని లీజుకు తీసుకోవడం ఎంతవరకు సమంజసం? లీజుకు తీసుకునేటప్పుడు చెప్పే దానికి అనుగుణంగా వాటిని ఉపయోగించకుండా అక్రమ పద్దతుల ద్వారా లే-అవుట్లను వేసి అమ్మి వేయడం ఎంతవరకు సమంజసం? ఈ విషయంలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

10.50am

ఈ విషయమై టాస్క్ ఫోర్సు వేసి ఇప్పటివరకూ ఎన్ని లీజుకి ఇచ్చారు, లీజుకు ఇచ్చినవాటి ప్రకారం అవి ఉపయోగపడుతున్నాయా లేదా, అక్రమ లే అవుట్లుగా చేశారా, అమ్మినవాటిని వెనక్కు తీసుకోవడమెలాగ అనేటటువంటి విషయాలపై ప్రత్యేకమైన కార్యాచరణ ఏర్పాటు చేయాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, సుబ్బారావు అనే వ్యక్తికి సర్వే నెం. 326లోని 3 ఎకరాలు లీజుకు ఇవ్వడమైంది. తరువాత అదే కుటుంబంలోని సత్యప్రసాద్, సరిత అనే వ్యక్తులు ప్లాటింగ్ చేసి అమ్మడం జరిగిందని కంప్లైంట్ రాగానే, వెంటనే అదే రోజున ఖాళీ చేయించడం జరిగింది. రిజిస్ట్రేషన్ అయిన వాళ్లు కోర్టుకు వెళ్లారు. కోర్టు స్టేటస్ కో ఆర్డర్స్ ఇచ్చింది. ఆ స్థలాన్ని ఇరిగేషన్ శాఖ తీసుకున్నది. ఇరిగేషన్ స్థలాలు కొన్ని వేల ఎకరాలు ఉన్నాయి. సభ్యులు చెప్పిన విధంగా మేము ఒక నెల రోజులనుండి రెవెన్యూ రికార్డులలో లేని ఇరిగేషన్ స్థలాల పహానీ నకలు తీసుకోవడానికి ఒక రెవెన్యూ డివిజనలు అధికారి, ప్రతి జిల్లాకు ఒక స్టేట్ జిల్లా అధికారిని నియమించాలని ప్రతిపాదనలు చేస్తున్నాము. ఆ విధంగా చేయించి, ప్రతి సంవత్సరం నీటిపారుదల శాఖకు మరియు రెవెన్యూ వారు రికార్డులు చెక్ చేసుకుంటూ, రిజిస్ట్రేషన్ ఆఫీసులో కూడా ఇరిగేషన్ స్థలాల సర్వేనంబర్లు ఇచ్చి వాటిని రిజిస్ట్రేషన్ చేయవద్దు అని వాళ్లకు కూడా సమాచారం ఇవ్వాలని ఆలోచిస్తున్నాము.

ప్రశ్న నెం. 6717 (14)

సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, బాలసుబ్రహ్మణ్యం విటపు, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) విశాఖపట్నం ఏజన్సీలో బాక్సైట్ గనుల త్రవ్వకాన్ని అనుమతించవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ ఉత్తరువులను జారీ చేసిందా ;

ఆ) అయితే, లేఖను, సంబంధిత మెమోను సభా సమక్షంలో ఉంచగలరా;

ఇ) రాష్ట్ర ప్రభుత్వం సదరు మెమోను అమలుపరచడానికి చర్యలు తీసుకుందా?

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు (శ్రీమతి గల్లా అరుణకుమారి)

అ)అవునండీ.

ఆ) 28-09-2012 తేదీగల కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహార మంత్రిత్వ శాఖ సి అండ్ ఎల్ ఎం డివిజను, కార్యాలయ మెమొరాండం నెం. 18013/2/2012 – సి అండ్ ఎల్ ఎం – 11 ప్రతిని సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) రాష్ట్ర ప్రభుత్వం 07-02-2013 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.11) శాఖ లేఖ నెం. 6582/M.III (2)/ 2012 ద్వారా కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఆంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు పెండింగులో ఉండగా ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థకు మంజూరు చేసిన బాక్సైట్ గనుల త్రవ్వకం కౌళ్లు రద్దు చేయడానికి వారు జారీ చేసిన ఆదేశాన్ని పునఃపరిశీలించవలసిందిగా కేంద్రప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖను కోరడమయింది.

శ్రీ ఎం. వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, క్లాజు (3) 5వ షెడ్యూలులో ఉన్న భాగానికి సంబంధించి. “The executive power of the Union shall extend to the giving of directions to the State as to the administration of the said areas” ఇది రాజ్యాంగంలో ఒక భాగం. షెడ్యూలు ప్రాంతాల ప్రయోజనాలను కాపాడడానికి Executive Power is with the Union Government. It is executed

through the Governor రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను పునః పరిశీలించమని గానీ, లేదా ఆదేశాలను అమలు జరపమని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమవుతుంది. మంత్రిగారు ఇచ్చిన సమాధానం రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది అని నేను ముందుగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. తమరు రాజ్యాంగ నిపుణులు కాబట్టి ఈ విషయాన్ని తమరు పరిశీలించగలరని భావిస్తున్నాను. ప్రధానమంత్రిగారి కార్యాలయంలో కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిగారు మరో 7 గురు మంత్రుల సమక్షంలో కుదుర్చుకున్న ఈ ఎమ్ఓయు చెల్లదు అనే నిర్ణయానికి వచ్చి వారు ప్రభుత్వానికి తెలియచేశారు. దానికి ప్రభుత్వం స్పందించకుండా ప్రభుత్వం పునఃపరిశీలించమని అనడం సబబు కాదు. హిందూజా ఏ విధంగా అయితే మనలను ఖాతరు చేయడం లేదో, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఖాతరు చేయడం లేదని అనిపిస్తున్నది. అసలు కుదుర్చుకున్న ఎమ్ఓయు ఎంత అడ్డగోలుగా ఉన్నదంటే – ఒక క్లాజు చదువుతాను. "APMDC shall peruse the applications already filed by them with the Government of India for Forest and Environmental clearances required and get the mining leases cleared for the general bauxite deposit". అంటే మేము మైనింగ్ క్లియరెన్సులు తెప్పిస్తాము అని ఏపిఎమ్‌డిసి అగ్రిమెంట్ చేసుకున్నట్లు ఉన్నది. అసలు మైనింగ్ క్లియరెన్సులు ఎవరు ఇస్తారు? కేవలం కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు మాత్రమే అధికారం ఉన్నది. వారు అనుమతి ఇవ్వవచ్చు, ఇవ్వకపోవచ్చు. మేము పర్యావరణ అనుమతులు తెప్పిస్తాము అని ఎమ్ఓయు రాసుకుంటే దానర్థం preempt కదా! కాబట్టి పర్యావరణ మంత్రిత్వ శాఖ లేదు, పబ్లిక్ హియరింగ్ లేదు ఏమీ లేదు, ఇదంతా ఒక బ్రోకర్ వ్యవహారం లాగా ఉంది గానీ, ఏపిఎమ్‌డిసి వారికి రాజ్యాంగం అంటే గౌరవం ఉన్నట్లు లేదు సార్. రాష్ట్ర ప్రభుత్వానికే లేదు. కేంద్ర ప్రభుత్వం ఎంఓయు చెల్లదు అని చెప్పిన తరువాత అన్‌రాక్ కంపెనీ వాళ్లు ఇష్టం వచ్చినట్లు అక్కడ పనిచేస్తున్నారు. ఆ ప్రాజెక్టు కట్టడం వల్ల మాకవరం పాలెంలో .....

(బ్రోకర్ అన్న పదం వాడడం సరి కాదని ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అంతరాయం)

SRI M.V.S. SARMA: Yes. APMDC acted as a broker. What is wrong in it? Chairman Sir, if I have used any unparliamentarily word then kindly delete it. అదేమీ అగౌరవమైన పదం కాదు. Brokerrise is an official business. That is not a big issue. It's an agent. What is wrong in it? Can APMDC preempt a process of Forest and Environmental clearances….

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అంతరాయం)

SRI M.V.S. SARMA: Chairman Sir, I have mentioned about APMDC, not about any Minister or any individual.

మిస్టర్ ఛైర్మన్ : శర్మ గారూ! ఏపిఎమ్‌డిసి కూడా రాష్ట్ర ప్రభుత్వంలో ఒక భాగమే. బ్రోకర్ అనే పదం కాకుండా ఏజెంట్ అని చెప్పవచ్చు కదా!

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః చెబుతాను సార్. I am not particular about any word. గతంలో ఈ హౌస్‌లో నా తప్పు లేకపోయినా క్షమాపణ చెప్పాను. ప్రజలకు ప్రయోజనం కలుగుతుందంటే వంద క్షమాపణలు చెబుతాను. నాకెటువంటి గౌరవం ప్రతిష్టలు లేవు. నేనంత గొప్పవాణ్ణి కాను. ఒక సాధారణ రిటైర్డ్ వ్యక్తిని. I have very little personal prestige involve. So, I don't mind apologizing to anybody for any reason whether it is valid or invalid and I don't bothered about it. నా ప్రశ్న ఏమిటంటే ఏపిఎమ్‌డిసి ఫారెస్ట్ క్లియరెన్స్ తెప్పిస్తాను అని ముందుగానే ఎమ్ఒయులో రాసుకోవడం అనేది జరిగింది. గతంలో కూడా ప్రజలు పాయింటవుట్ చేశారు. How they can preempt the process to be undertaken by the Central Government. కాబట్టి ఈ ఎమ్ఒయు మొత్తం ఇల్లీగల్. Hon'ble Prime Minister's office directly opined that Memorandum of Understandings should be cancelled. తరువాత మేము ప్రభుత్వానికి అప్పీలు చేస్తున్నాము అని సమాధానం వచ్చిందంటే ప్రధానమంత్రి కార్యాలయమన్నా ఖాతరు లేదు, కేంద్రప్రభుత్వమన్నా ఖాతరు లేదు, గిరిజన శాఖ మంత్రి డైరెక్షన్ ఇచ్చినా ఖాతరు లేదు, రాజ్యాంగంలోని 5 షెడ్యూలు ప్రకారం ఉన్న హక్కులు ఖాతరు లేదు. అన్‌రాక్ కంపెనీని తప్ప ఎవరినీ ఖాతరు చేయరా? అక్కడ హిందూజా కంపెనీ, ఇక్కడ అన్‌రాక్ కంపెనీ. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఖాతరు చేయని పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం ఉంటే ఇక రాజ్యాంగాన్ని ఎవరు కాపాడతారు? ఈ విషయంలో తమరు డైరెక్షన్ ఇవ్వాలి.

శ్రీమతి గల్లా అరుణకుమారి (చంద్రగిరి) ః అధ్యక్షా, ఇది పెద్దల సభ. చాలా గౌరవంగా వ్యవహరించవలసిన అవసరం ఉన్నది. సబ్జెక్టు డీవియేట్ కాకుండా చూడవలసిన అవసరం ఉన్నది. శర్మ గారంటే మాకందరికీ చాలా గౌరవం ఉన్నది. ఏపిఎమ్‌డిసికి లీజుకి ఇచ్చినందున అనుమతులు మనమే తీసుకువస్తాము. ఏపిఎమ్‌డిసి రాష్ట్రప్రభుత్వ సంస్థ. దానిని బ్రోకర్ అని అనడం నిజంగా అభ్యంతరకరము.

11.00 AM

అధ్యక్షా, ప్రధానమంత్రిగారి వద్ద సమావేశం జరిగినట్లు గౌరవ సభ్యులు చెప్పారు. అధికారికంగా మాకు తెలీదు. వారినుంచి ఎటువంటి ఆదేశాలూ మాకు రాలేదు. వారి ఆదేశాల ప్రకారం తప్పకుండా పనిచేస్తాము. కేంద్రమంత్రి వ్రాసినా, ఎవరు వ్రాసినా చట్టం అనేది ఒకటుంటుంది. ఈ డిపార్టుమెంటులో చట్టాన్ని అనుసరించి పనిచేయడం జరుగుతుంది.

రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారమే ఎ.పి.ఎమ్.డి.సి.కి మంజూరు చేసిన మైనింగు లీజులను రద్దు చేయాలని కేంద్ర గిరిజన మంత్రిత్వశాఖ ఆదేశించడం జరిగింది. కేంద్ర గిరిజన మంత్రిత్వశాఖ ఆదేశాలను కూడా పరిశీలించడం జరిగింది. గతంలో ఈ విషయమై గౌరవ కేంద్ర గిరిజన శాఖా మాత్యులు శ్రీ కిషోర్ చంద్రదేవ్ గారు గౌరవ గవర్నర్ గారిని బాక్సైట్ మైనింగు లీజులను రద్దు చేయాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో సమాధానాన్ని కూడా గవర్నర్‌గారికి సమర్పించడం జరిగింది. గవర్నర్ గారు ఆ లీజుల రద్దుకోసం చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర గిరిజన శాఖా మాత్యులు శ్రీ కిషోర్ చంద్రదేవ్ గారు పలు కారణాలు తెలుపుతూ కేంద్రగిరిజనశాఖ కార్యాలయం మెమోరాండమ్ ద్వారా బాక్సైట్ లీజులను రద్దు చేయాలని ఉత్తర్వులను జారీచేశారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కారణాలు, వివరాలను కేంద్రప్రభుత్వానికి సమర్పిస్తూ, లీజులు రద్దు చేయాలనే నిర్ణయాన్ని మరోమారు పరిశీలించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ విషయంపై చాలా వేదికలమీద చర్చలు కూడా జరిగాయి. గతంలో ఈ విషయంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానాన్ని కూడా యివ్వడం జరిగింది. ఈ ప్రాంతం షెడ్యూల్డ్ ఏరియా, రిజర్వ్ ఫారెస్ట్ అని తెలుసు. ఏజెన్సీ నియమాలు, అటవీ నియమాలు, మైనింగు చట్టాలు అమలవుతాయి. ప్రతి దానికీ నియమాల ప్రకారం అనుమతులు రావలసి ఉంటుంది. చట్టాలకు లోబడే మైనింగు కూడా జరుగుతోందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. శ్రీ జె.సి. కాలా కమిటీ నివేదికకు సంబంధించి అధికారికంగా సమాచారం ఇంకా రాలేదు. ఆ కమిటీ ఆ ప్రాంతాన్ని సందర్శించి, ఎంక్వైరీ చేయడం జరిగింది. వారి నివేదిక ఆధారంగా కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు మైనింగు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. విశాఖపట్నం జిల్లాలో 20 లీజుల గురించి కేంద్ర ప్రభుత్వానికి.....

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, మేము బాక్సైట్ గురించేమీ అడగలేదు. దయచేసి దానిగురించి చెప్పి మిగతా విషయాలను తప్పుదోవ పట్టించొద్దండి.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, వారు అడిగిన వాటి గురించి మా వద్ద ఉన్న సమాచారాన్ని నేను చెప్పాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, అది రాజ్యాంగ సమస్య. ఇచ్చినటువంటి ఉత్తరువు మంత్రిగారు ఇవ్వలేదు. It is an Office memorandum from the Ministry of the Tribal Affairs Sir. The Government of India by virtue of the powers vested in it vide Clause III of the V Schedule of the Constitution of India about the Executive Powers of the Union hereby directs the Government of Andhra Pradesh to cancel the mining leases. ఆ విధంగా ఉంటే మేము మైనింగును చేపడతామని ఇప్పుడు కూడా చెబుతున్నారు. ఇప్పుడు మంత్రిగారు మాట్లాడినపుడు కూడా అనుమతులకు లోబడి మైనింగును చేపడతామని చెబుతున్నారు. ఆ అనుమతి రద్దు అయ్యింది. ఈ ఉత్తర్వును మేము గౌరవిస్తామని చెప్పడం లేదు. మరి రాజ్యాంగానికి ఏమి గౌరవం ఉంది? ఈ సభకు ఏమైనా అర్థం ఉందా? Is it the Government serious about the up holding of the Constitution of India. శ్రీ కిషోర్ చంద్రదేవ్‌గారు గారు శ్రీకాకుళంలో జిల్లా పరిషత్ సమావేశంలో ఉన్నప్పుడు ఈ ఉత్తర్వును అమలు జరుపుతారా అని వారిని అడిగితే, అమలు జరపకపోతే ఈ రాజ్యాంగం అమలులో లేనట్లే అని వారు చెప్పారు. అంత స్వీపింగ్ కామెంట్ చేయవలసిన పరిస్థితి వచ్చింది. మొన్న శ్రీ కిషోర్

చంద్రదేవ్‌గారు సమావేశంలో చెప్పినపుడు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అన్నీ చట్టప్రకారమే చేస్తాము, చట్టం తన పని తాను చేసుకుపోతుందనే డైలాగును చెబుతున్నారు. 5వ షెడ్యూల్డు ఏరియాలో కేంద్రప్రభుత్వానికి ఎక్స్‌క్లూజివ్ అధికారం ఉంది. గిరిజనుల హక్కులను కాపాడతారని రాష్ట్రప్రభుత్వానికి, శాసనసభకు, శాసనమండలికి కూడా లేని అధికారం 5 వ షెడ్యూలుపై కేంద్రప్రభుత్వానికి ఉన్నది. అటువంటి దానిపై వారు ఇచ్చిన ఆదేశాలను అమలు పరచడం తప్ప మరొక మార్గం రాష్ట్ర ప్రభుత్వానికి లేదనే విషయాన్ని నేను చెబుతున్నాను. మేము అనుమతులకు లోబడి మైనింగు చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. Moreover, it is *ultra vires* to the Constitution and the Hon'ble Chairman should give a ruling in the matter that the State Government should go within the limits of the Constitution of India.

ఇది చాలా దుర్మార్గమైన విషయం.

SRI C. RAMACHANDRAIAH ( Assembly) : It is true that the Ministry of Tribal Affairs had sent a direction to the Government of Andhra Pradesh. In view of the powers conferred on the Government of India to cancel the leases that were granted to the APMDC. Sir, this Government has got due respect towards the Constitution. It is a creation under the Constitution. All these Institutions are products of the Constitution. We have high respect. But, at the same time, in the interest of the State, the Government has got power to request the Government of India to reconsider its direction. That is what we have done.

SRI K. DILEEP KUMAR (ఖమ్మం, వరంగల్, నల్గొండ) : Sir, with your permission, నేడు షెడ్యూల్డు ఏరియాలో మైనింగు చేయడానికి మాకు గానీ, వేరే వారికి గానీ అప్లికేషన్ పెట్టుకోవడానికి అర్హత లేదు. అది ఒక మైనింగు రూల్. దురదృష్టవశాత్తూ, షెడ్యూల్డు ఏరియాలో ఉండేవారు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు. వారి ఇంటెరెస్ట్‌ను మనం ప్రొటక్ట్ చేయాలి కాబట్టే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని రూల్స్‌లో ఉంది. అయితే ఎ.పి.ఎమ్.డి.సి. సంస్థకు మినహాయింపు ఉంది. ఎ.పి.ఎమ్.డి.సి. సంస్థ అనేది ఒక గ్రూప్ ఆఫ్ ఆఫీసర్లు మాత్రమే. వారి వద్ద యంత్రాలు లేవు, పరికరాలు లేవు. వారంతట వారు మైనింగు పనులను చేయరు. ఎ.పి.మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ సంస్థ, ఆ సంస్థ పేరుమీద పక్కదారి పట్టించుకుని, వయా మీడియా ద్వారా కేవలం వారికి అవసరమైన వారికి కాంట్రాక్టులను అప్పజెప్పే సంస్థ తప్ప మరొకటి కాదు. దానిపేరు మీద గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో కరెస్పాండెన్స్ జరిపి అక్కడున్న వేలాది మంది గిరిజనుల జీవితాలతో ఆడుకుంటున్నారు. శ్రీ కిషోర్‌చంద్రదేవ్‌గారు ఆ ప్రాంతంవారు కాబట్టి అక్కడున్న గిరిజనుల జీవితాలు నాశనమవుతాయని ఆ లెటర్‌ను వ్రాయడం జరిగింది. దానిని మీరు గౌరవించాలి తప్ప ఇందులో రాజ్యాంగం ఏమిటి, చట్టం ఏమిటి? ఏ రకంగా మళ్లీ ఎ.పి.ఎం.డి.సి. సంస్థను వాడుకుని అస్మదీయులకు కాంట్రాక్టులను అప్పజెప్పడానికా ఈ ప్రభుత్వం ఉన్నది? It is very bad. You have to protect the interests of the Tribal people. APMDC is nothing but a group of Officers and there was no infrastructure.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలు ఇందులో ఇమిడి ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలేవీ ఇమిడి ఉండలేదు. ఇందులో కేవలం రెండు కంపెనీలకు చెందిన ప్రయోజనాలు మాత్రమే ఇమిడి ఉన్నాయి. వారికి కూడా ఈ మైనింగు వల్ల సంవత్సరానికి రూ. 10 వేల కోట్లు రాబడి వచ్చే పరిస్థితి ఉంది. ఎన్ని సంవత్సరాలకు లీజు యిస్తారంటే, అన్‌లిమిటెడ్. రాష్ట్రప్రభుత్వానికి రావలసిన మొత్తం కేవలం రెండు ప్రయివేటు కంపెనీలకు ఇచ్చే విధానాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. గిరిజనులు కూడా దానిని వ్యతిరేకిస్తున్నారు. అక్కడ మావోయిస్టుల త్రెట్ ఉన్నది. ప్రభుత్వం ఆలోచించి చేయాలి. దీనిని సమర్ధించే జడ్.పి.టి.సి.సభ్యులను, ఎమ్.పి.టి.సి. సభ్యులను, ఎమ్.పి.పి.సభ్యులను, మంత్రిగారి భర్తను కూడా వారు చంపేయడం జరిగింది. ఆ ప్రాంతంలోని మొత్తం అందరితో రాజీనామాలను కూడా వారు ఇప్పించడం జరిగింది. ఈ నిర్ణయం గిరిజనుల ప్రాణాలతో లింక్ పడి ఉంది. శ్రీ రాహుల్ గాంధీగారు ఒరిస్సా వెళ్లి బాక్సైట్ మైనింగును రద్దు చేయించారు. మైనింగును రద్దు చేయాలని శ్రీ కిషోర్ చంద్రదేవ్‌గారు కూడా ఒక స్టేట్‌మెంట్‌ను ఇచ్చారు. శ్రీమతి సోనియాగాంధీ గారు కూడా దీనిని రద్దు చేయాలని చెప్పడం జరిగింది. మొన్న సమావేశంలో కూడా శ్రీ జైరాం రమేష్‌గారు ఆ ప్రాంతంలో మైనింగును 20 సంవత్సరాలపాటు బహిష్కరిస్తున్నామని చెప్పడం జరిగింది. కేంద్రప్రభుత్వం ఆదేశాలిచ్చిన తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వం పునఃపరిశీలిస్తామని చెప్పడం సరైన విధానం కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రెండు కంపెనీల యొక్క ప్రయోజనాల కోసం పనిచేస్తోంది తప్ప రాష్ట్ర ప్రయోజనాలు, గిరిజనుల ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలంటే వారికి లెక్క లేదని మేము భావించవలసిన పరిస్థితి ఏర్పడుతోంది.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, చట్టం ప్రకారమే ఎ.పి.ఎం.డి.సి. సంస్థకు ఇచ్చాము. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకే పనిచేస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ కేంద్ర గిరిజన శాఖా మంత్రి శ్రీ కిషోర్‌చంద్రదేవ్ గారి లేఖలో "షెడ్యూల్డు ఏరియాలో ఎ.పి.ఎం.డి.సి. సంస్థకు మైనింగు లీజును మంజూరు చేయడం నిబంధనలకు విరుద్ధమని" అన్నారు. కానీ మైన్స్ అండ్ మినరల్ యాక్ట్, 1957 వ సంవత్సరంలో ఎ.పి.స్టేట్ అమెండ్‌మెంట్ యాక్ట్, సెక్షన్ 11 (5) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సంస్థకు మైనింగు లీజును మంజూరు చేయవచ్చు, సమతా జడ్జిమెంటులో గౌరవ సుప్రీంకోర్టు ఇదే విషయాన్ని తెలిపింది. పెసా (PESA) చట్టం, 1966 ప్రకారం ప్రభుత్వం నిబంధనలను అతిక్రమించలేదు. ఈ విషయంలో శ్రీ జె.సి.కాలా కమిటీ నుంచి ఇంకా ఆదేశాలు రావలసి ఉంది. కేంద్రం నుంచి కూడా ఇంతవరకూ ఈ విషయంలో క్లియర్‌గా ఆదేశాలు రావలసి ఉంది. ఆ ఆదేశాలు రాగానే మేము పరిశీలించి రద్దు చేయిస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

11.10am

(అంతరాయం)

( "గిరిజనుల ప్రయోజనాలను కాపాడాలి", "కంపెనీల ప్రయోజనాలను కాపాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి-నశించాలి" అంటూ సభ్యులు సర్వశ్రీ ఎం.వి.ఎస్ శర్మ, దాడి వీరభద్ర రావు, కపిలవాయి దిలీప్ కుమార్, విటపు బాలసుబ్రహ్మణ్యం, బి. మోహన్ రెడ్డి, డా. ఎం. గేయానంద్, డా. కె. నాగేశ్వర్, చుక్కా రామయ్య, వై.శ్రీనివాసులు రెడ్డి తమ, తమ స్థానాల నుండి లేచి నిలబడి నినాదాలు చేయసాగారు. )

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా? లేదా.

MR. CHAIRMAN : Fifth Schedule is the reconciliation subject to the provisions of the Constitution. అంతేగాని రీకన్సిలేషన్ అంటే ఓవరాల్‌గా చేయమని చెబుతారా. The matter is before the Government of India.

SRI C. RAMACHANDRAIAH: Sir, I fully appreciate the concerns of the Hon'ble Members of the Legislative Council on this subject. This Government is none to protect the interests of the Tribal people and we are also equally concerned. Having taken a decision we have received a decision from the Government of India and the Government of India has been conferred with very wide powers about the rights of the Tribal people are concerned and being a Chairman to one of the Committee in Parliament I myself has contributed to that effect. Having received the direction it is not the question of one industry or set of industries. We have also requested the Government of India to reconsider that and we have also stated certain things and the decision of the Government of India is absolute.

డా. ఎం. గేయానంద్ ః రీ కన్సిడర్ చేయాలని అడగడానికి కారణం ఏమిటి?

SRI C. RAMACHANDRAIAH: If you want an answer then I will give. Having done it, if the Government of India directa the State Government. We have no option, except to implement it. That is what I want to tell.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, దీని కోసం పదకొండు సంవత్సరాల నుంచి పోరాడుతున్నాం. అయినా ఈ ప్రభుత్వం పునరాలోచన చేయకుండా మైనింగ్ చేస్తామనడం ఎంత వరకు సమంజసం. It is not the proper way. మైనింగ్ ఆపుతామని హామీ కావాలి.

(సర్వశ్రీ ఎం.వి.ఎస్ శర్మ, దాడి వీరభద్ర రావు, కపిలవాయి దిలీప్ కుమార్, విటపు బాలసుబ్రహ్మణ్యం, బి. మోహన్ రెడ్డి, డా. ఎం. గేయానంద్, చేరుపల్లి సీతారాములు, చుక్కా రామయ్య తదితరులు "మైనింగ్ ఆపుతామని ప్రభుత్వం నుండి హామీ కావాలని" అంటూ వెల్‌లోకి వచ్చి నినాదాలు చేయసాగారు.)

MR. CHAIRMAN: Now, the House is adjourned for 20 minutes.

( Then, the House adjourned at 11-15 a.m.)

మ 12.50

(THE HOUSE REASSEMBLED AT 12.51 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: The remaining questions from Question Nos.15 to 20 are postponed.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : అధ్యక్షా, ఇందాక సభ అర్థాంతరంగా అయిపోయింది. మంత్రిగారు నా ప్రశ్నకు సమాధానం చెప్పనప్పుడు నేనొక రాజ్యాంగపరమైన అంశాన్ని ప్రస్తావించాను. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాలు 5వ షెడ్యూల్ ఏరియాకు సంబంధించి స్వీపింగ్ పవర్స్ ఉన్న రీత్యా రాష్ట్ర ప్రభుత్వానికి కానీ, మన శాసన సభ, పరిషత్తులకు కానీ నేరుగా అజమాయిషీలు చేసే అధికారాలు లేవు. Only through Tribal Advisory Council and Governor can the orders be implemented. అటువంటి స్వీపింగ్ అధికారాలు గిరిజనుల రక్షణ కోసం పెట్టినటువంటివి. వాటిని పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నపుడు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని రాజ్యాంగాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఉత్తర్వులను అమలు జరుపుతామని మంత్రిగారు మాకు స్పష్టంగా చెపుతారా? లేదా మళ్ళీ మేము పునరాలోచన చేశామని రాశాము కాబట్టి ఒకవేళ పునరాలోచన చేస్తే, మేము గనుల త్రవ్వకం జరుపుతామని అంటారా? ఈ రెండింటిలో పునరాలోచనకు నిలబడి ఉన్నారా? లేదా పైనుంచి వచ్చిన ఉత్తర్వులను అమలుచేయడానికి ఉన్నారా? ఏదో ఒకటి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాము. లేకపోతే రాజ్యాంగ పరమైన అంశాన్ని, రాజ్యాంగ విరుద్ధమైన అంశాన్ని ఈ సభ ద్వారా సమర్థించినట్లవుతుంది. దయచేసి తమరు ఆలోచించండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇది గిరిజనులందరికీ సంబంధించిన విషయం. ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉంది. అన్ని రకాల రెమిడీస్‌ను కూడా ఉపయోగించడం జరిగింది. గవర్నర్ గారి దగ్గరకు వెళ్ళడం జరిగింది. వారు కూడా చర్యలు తీసుకోవలసిందే అని చెప్పడం జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కేంద్ర మంత్రులు జైరాం రమేష్‌గారు, కిషోర్ చంద్రదేవ్ గారు ఇద్దరూ కూడా మేము న్యాయం చేస్తాము, ఇరవై సంవత్సరాల వరకూ బాక్సైట్ తవ్వడానికి వీలులేదని బహిరంగ ప్రకటన చేశారు. కేంద్ర గిరిజన మంత్రిత్వశాఖ నుండి 28.9.2012వ తేదీన ఆ ఉత్తర్వులను కూడా జారీ చేశారు. దీనిని రద్దు చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చారు. పునః పరిశీలన చేయమని రాశామని అంటున్నారు. పునః పరిశీలన ఏమి చేశారు? ఆ లెటర్‌హెడ్‌ను సభలో

పెట్టండి. మీరు ఏ గ్రౌండ్స్‌మీద పునః పరిశీలన అడిగారు? అసలు రాజ్యాంగబద్ధంగా మాకు సంక్రమించిన అధికారాల ప్రకారంగా ఉత్తర్వులు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. మీకున్న అధికారాలేమిటి? అదికాదని ఏ గ్రౌండ్స్‌మీద మీరు చెబుతున్నారు? లేఖలో ఏమని రాశారు? సభలో చదివి వినిపించండి.

మిస్టర్ ఛైర్మన్ ః(మంత్రి శ్రీమతి గల్లా అరుణకుమారిని ఉద్దేశించి) కేంద్ర ప్రభుత్వం నుండి లెటర్ ఏమి వచ్చింది? and on what re-consideration was sought, those letters may be placed before the House, that is what he is asking.

శ్రీమతి గల్లా అరుణకుమారి ః అధ్యక్షా, ఆ లేఖలను ప్రతి ఒక్క సభ్యునికి అందజేస్తాము. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ నియమించిన శ్రీ జె.సి.కాలా కమిటీ నివేదిక సూచనలు ఇంకా అందవలసి ఉంది. ఇదివరకే నేను చెప్పడం జరిగింది. బాక్సైట్ తవ్వకం వల్ల గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల ఆర్థిక, సామాజిక పరిస్థితులపై పడే ప్రతికూల ప్రభావాలను పర్యావరణ అంశం, నదీ పరివాహక ప్రాంతాలు దెబ్బతినడం, గిరిజనుల తరలింపు, మంచినీటి కాలుష్యం తదితర అంశాలన్నీ ఈ కమిటీ పరిశీలిస్తుంది. అదేవిధంగా ఈ కమిటీ నివేదిక కేంద్ర పర్యావరణ శాఖకు సమర్పించారు. వారి నుండి వచ్చే ఆదేశాలు, అనుమతుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఏ కమిటీ?

శ్రీమతి గల్లా అరుణకుమారి ః కాలా కమిటీ. రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వాళ్ళు సర్వే చేశారు. నివేదికలన్నీ కమిటీ వారు తీసుకున్నారు. ఇంకా వారినుండి తుది నివేదిక రావాల్సి ఉంది. అది వస్తేగానీ మేము ఏమీ చేయడానికి లేదు.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఆ కాలా కమిటీ స్పష్టంగా నివేదిక ఇవ్వడం జరిగింది వాళ్ళకి అధికారికంగా వచ్చిందో, లేదో తెలియదు కానీ, నేనే ఆ కమిటీ నివేదికను ఇక్కడ సభలోనే ముఖ్యమంత్రిగారికి అందచేయడం జరిగింది. ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ తాలూకు సమావేశాన్ని పెట్టాలి. అది పెట్టే వరకూ కూడా దీనిని అమలుచేయడానికి వీలులేదని కాలా కమిటీ చాలా స్పష్టంగా సూచన చేసింది. ట్రైబల్ అడ్వయిజరీ కౌన్సిల్ తాలూకు సమావేశాన్ని పెట్టాలని వారు ఆదేశాలు జారీ చేశారు. దానిని కన్వీన్ చేయండి, కన్వీన్ చేసే కమిటీ తాలూకు రిజల్యూషన్‌ను తీసుకోమని చెప్పడం జరిగింది. ఇవాల్టివరకూ ఆ కమిటీ తాలూకూ నివేదికను బుట్టదాఖలుచేశారు. దానిని పెట్టకపోవడమనేది

పాపం. ఇంక కాలాకమిటీ నివేదిక ఏమిటండీ? అవన్నీ దృష్టిలో పెట్టుకుని దీనిని రద్దు చేయమని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీమతి గల్లా అరుణకుమారి ః ఇంతవరకూ మాకు అధికారికంగా ఉత్తర్వులు రాలేదు. అవి వచ్చిన తరువాత మేము యాక్ట్ చేయడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు ః నాకే వచ్చినపుడు ప్రభుత్వానికి రాలేదంటే ఏమి చేస్తాం? కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అమలుజరుపుతారా? లేదా? అమలుజరపకపోతే ఎందువల్ల అమలుజరపరు? అదే చెప్పండి.

(అంతరాయం)

శ్రీమతి గల్లా అరుణకుమారి ః కేంద్ర ప్రభుత్వానికి రాయడం జరిగింది. మళ్ళీ గవర్నర్‌కు కూడా వాళ్ళు లేఖ రాశారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః వాళ్ళు రాసిచ్చింది మీరు చదువుతున్నారు.

శ్రీమతి గల్లా అరుణకుమారి ః అధికారులు మాకు సమాచారం రాకుండా ఏదంటే అది కాకమ్మ కబుర్లు చెప్పలేము కదా?

(అంతరాయం)

శ్రీ బి.చెంగల్‌రాయుడు ః (సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములును ఉద్దేశించి) మీరు ఎన్నయినా మాట్లాడండి. వాళ్ళు రాసిచ్చారు, మీరు చదువుతున్నారనే పదమేంటి?

(అంతరాయం)

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ ః కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అమలుపరుస్తారా? లేదా?

(అంతరాయం)

శ్రీమతి గల్లా అరుణకుమారి ః కేంద్రప్రభుత్వం మైనింగ్ డిపార్టుమెంట్ నుండి ఇంతవరకూ మాకు ఏ ఆదేశాలు రాలేదు.

SRI DADI VEERABHADRA RAO: Sir, (quoting from the Memorandum issued by the Ministry of Tribal Affairs, C&LM Division, Sastry Bhavan, New Delhi, Dated 28.09.2012,)

"Therefore, Government of India, by virtue of the powers vested in it vide Clause (3) of the V Schedule of Constitution about the Executive Powers of the Union, hereby directs the State Government of Andhra Pradesh to cancel the mining leases to APMDC immediately and report compliance."

ఇంతకంటే ఏమి కావాలి. కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ సంతకం చేసి ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఇంతవరకూ ఎందుకు అమలుపరచలేదు. ఇప్పుడైనా అమలుపరుస్తారా? లేదా? మంత్రిగారూ, కేంద్ర ప్రభుత్వం మీ ప్రభుత్వం. అది మా ప్రభుత్వం ఏమీ కాదు. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఉత్తర్వులను జారీ చేస్తే దానిని మీరు డినై చేస్తున్నారు. సోనియాగాంధీగారి సూచనలను డినై చేస్తున్నారు. రాహూల్ గాంధీగారి తాలూకు చర్యలు డినై చేస్తున్నారు. ప్రధానమంత్రిగారి సూచనలను డినై చేస్తున్నారు. మీ మంత్రులు, మీరు పాటించడం లేదు. ఏం చేస్తున్నారు?

మ.1.00

రీ కన్సిడర్ చేయమని వ్రాయడానికి ఈ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల దగ్గర ఎంత పుచ్చుకున్నది?

శ్రీమతి గల్లా అరుణకుమారి ః ఆ మాటలు మంచివి కావు...

SRI C. RAMACHANDRAIAH: It is very sad that sweeping allegations are made, that too, by a person not less than the Leader of the House. I will submit Sir….the direction has come from the Government of India, which, he has read out, it is correct. It is only a direction. It may be noted that the directions of the Government of India are also appealable and therefore, the Government of Andhra Pradesh had preferred a revision before the Government of India to reconsider it.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఆ లెటర్‌ను చదవమనండి, లేకపోతే సభలో పెట్టమనండి...

MR. CHAIRMAN: Where is that letter then?....

SRI C. RAMACHANDRAIAH: The letter is there, in the files. Sir, I will tell you that the Government of India in its Memorandum quoted the Judgment rendered by the Hon’ble Supreme Court in Samata V/s State of Andhra Pradesh (1997) SCC 191 and

our contention is that, they have interpreted the Judgment in their way. The Government of Andhra Pradesh feels that Samata Judgment can be interpreted in our favour. Some bonafide contentions are there.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : ఇది కేవలం మైనింగ్‌కు సంబంధించిన అంశం...

SRI C. RAMACHANDRAIAH : Don't forget that .... Sir, this is a creation of the democracy. Within the framework of Constitution, we have a right to prefer the revision. You cannot question each and every activity of the Government by quoting the Constitution….. I said, we have preferred an appeal. For several cases, there is a provision for appeal. There are appealable Institutions too. We have done it. The orders of the Government of India are also appealable.

SRI M.V.S. SARMA : It is not our creation ....

SRI C. RAMACHANDRAIAH : The sum and substance of Samata Judgment is, that the lands of Tribals cannot be alienated in favour of non-tribals. But, there are certain exemptions too. The exemption is, the lands can be alienated in favour of the State Government, the Government of India or the Corporations created by the Government. APMDC, being a creation of the State, the Government of Andhra Pradesh is justifying it.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : దేనిని బేస్ చేసుకుని అప్పీల్ చేస్తున్నారు .....

SRI C. RAMACHANDRAIAH : There are many reasons . The sum and substance of Samata Judgment is, that the lands of Tribals cannot be alienated in favour of non-tribals. But, there are certain exemptions too. The exemption is, the lands can be alienated in favour of the State Government, the Government of India or the Corporations created by the Government. APMDC, being a creation of the State, the Government of Andhra Pradesh is justifying it.

శ్రీ దాడి వీరభద్రరావు : ఏపిఎండిసి వారు ఎవరికి ఇచ్చారు. దానిని కూడా ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారు.

SRI C. RAMACHANDRAIAH : That is the secondary thing. As per the powers vested vide clause 3 of the Fifth Schedule to Constitution, the Government of India said, the properties belonging to the Tribal cannot be alienated. దానికి నేను క్లారిఫికేషన్ ఇస్తున్నాను. There are many clarifications, based on which, the revision stands perfect. Let's wait till the Government of India disposes the Revision. దాని తరువాత మీరు ఏదైనా రైజ్ చేయండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అంటే, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను మేము లెక్కచెయ్యమని ఇప్పటికీ చాలా స్పష్టంగా చెబుతున్నారా? ఇప్పటికే అనురాగ్ కంపెనీ వారు కంపెనీని కూడా కట్టారు. వారికి ఈ

రాష్ట్రప్రభుత్వం మీద ఎంత నమ్మకం లేకపోతే వారు కంపెనీని కడతారు? ఈ రోజు గిరిజనులందరూ బాణాలు పట్టుకుని, ప్రాణాలు అరచేతిలో పట్టుకుని నిలబడి ఉన్నారు. ఆ మాత్రం కూడా లెక్కచేయకుండా మేం వాళ్ళకే కమిట్ అయిపోయి ఉన్నామని, వాళ్ళ తరపున రాష్ట్ర ప్రభుత్వం ఉంటామంటే, మరి మీరు కేంద్ర ప్రభుత్వానికి, మీ పార్టీ అధినాయకులకు ఏం విలువ ఇస్తున్నట్లు? ఇంత ఇండిపెండెంట్‌గా మీరు వ్యవహరించే పరిస్థితి ఎందుకు వచ్చింది?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, పోనీ ఈ పేరా వరకు గౌరవ మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. Sir, the mining in those areas would adversely affect the tribals in the area. Their livelihood will be lost. దీనిని అంగీకరిస్తే, అంగీకరించామని చెప్పమనండి.

MR. CHAIRMAN : I am not giving any mike ....

SRI C. RAMACHANDRAIAH: I am not questioning the sanctity of the order, but I can question the generality. Every direction of the Government has sanctity and it is binding on us. But, while running the State administrations, we have certain priorities and therefore, we have preferred the Appeal. Let the Government of India decide the Appeal pending before it.

SRI POTLA NAGESWARA RAO : Sir, By violating constitution...

MR. CHAIRMAN: That's why, I said, we will have discussions in my Chamber…. I am closing the issue now….

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఒక దీవా! భారతదేశ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక భాగం కాదా? కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను, బాధ్యతలను పాటించవలసిన అవసరం లేదా? రాజ్యాంగాన్ని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించడము అంటే ఎలా? ఇది ఒక దీవా?

SRI C. RAMACHANDRAIAH: I have been repeatedly telling that within the framework of Constitution, the Government will function and that, within that framework only, the Government of Andhra Pradesh has a right to prefer the Appeal and so they have preferred it.

SRI DADI VEERABAHDRA RAO: It is not at all an Appeal. కేవలం రీ కన్సిడర్ చేయమని ఉత్తరం వ్రాశారు.

SRI C. RAMACHANDRAIAH:That itself is an appeal. అప్పీల్ అంటే కేవలం కోర్టుకే వెళ్ళక్కరలేదు.

SRI DADI VEERABAHDRA RAO: If it is Appeal, you have to go to Court.

SRI C. RAMACHANDRAIAH: Request can also be called as an Appeal.

MR. CHAIRMAN: I have given enough time and I don't think, any more discussion is required on this subject….. I said we will have a separate meeting… I can only tell the Minister to call a meeting of Floor Leaders, have discussions and more than that, I cannot give any time of this House for discussions.

SRI M.V.S. SARMA: There should be clear-cut assurance from the House.

SRI C. RAMACHANDRAIAH: If you desire, we are prepared for a meeting too.

---interruption---

SRI M.V.S. SARMA: If you don't give any assurance, we are not going to allow the House to function. They should come with some assurance…

(గౌరవ ప్రతిపక్ష పార్టీల సభ్యులు వెల్ వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

("కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను – అమలు పరచాలి" అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు.)

SRI JUPUDI PRABHAKARA RAO ( నామినేటెడ్ ) : Sir after seeing the whole issue .... ఒక వైపు సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారు ఇచ్చిన పేపరు గౌరవ మంత్రిగారి వద్దకు చేరలేదని, మరొక వైపు గౌరవ మంత్రిగారు ఇచ్చిన ఒక డైరెక్షన్. ఇది నోరు లేనటువంటి మూగ జీవుల తరపున తెలివైనటువంటి కేంద్ర ప్రభుత్వం కానీ, మనలాంటి వాళ్లు కానీ మాట్లాడుకునే అంశం. దయచేసి మనం ఎన్ని వక్రభాష్యాలు తీసుకున్నా, ఎంత చర్చ జరిగినా, వారికి న్యాయం చేసే విధంగా ఉండాలి కానీ, వారికి అన్యాయం చేసి వేరే వాళ్ళకి అప్పగించే పద్ధతిలో ఈ దుర్మార్గానికి ఈ సభ ఒడిగట్టవద్దనేది నా అభిప్రాయం.

(వెల్ వద్ద ఉన్న గౌరవ ప్రతిపక్ష సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకర రావు గారికి ధన్యవాదాలు తెలియజేశారు.)

(అంతరాయం)

(బాక్సైట్ అనుమతులను రద్దు చేయాలి, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు పరచాలి, గిరిజనుల హక్కులను కాపాడాలి, కాపాడాలి, కాపాడాలి – గిరిజనుల హక్కులను కాపాడాలి అంటూ ప్రతిపక్ష సభ్యులు వెల్ వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు. )

MR. CHAIRMAN : I am not allowing .... వెల్‌లో ఉండి ఏం మాట్లాడతారు?

(అంతరాయం)

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు 'కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను కాపాడాలి' అంటూ నినాదాలు చేయసాగారు.)

MR. CHAIRMAN: Now, there will not be any more discussion. I have gone to the extent of advising the Minister to call for a meeting of Floor Leaders….I cannot go beyond that….You kindly understand, there are several Members who want to speak… I want to say one thing you try to cooperate with the proceedings and with the importance of the time. There are number of items of general discussions.

(వెల్ వద్ద ఉన్న సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ మాట్లాడుతూ, రాజ్యాంగ విరుద్ధంగా ఈ ప్రభుత్వం నడుచుకుంటుంటే మీరు సభను నడిపితే ఎంత, నడపకపోతే ఎంత – అన్నారు. )

('రాజ్యాంగాన్ని కాపాడాలి, గిరిజనుల హక్కులను కాపాడాలి' అంటూ నినాదాలు చేయసాగారు.)

Sri D. Srinivas : Sir, Please me mike.

MR. CHAIRMAN: (Addressing Sri D. Srinivas) How can I give you the mike, when there is such interruption….

*మ.1.10*

SRI D. SRINIVAS ( Assembly) : Sir, in the larger interest of the Tribal community, this direction has been given by the Government of India. I will appeal the concerned Minister, who is the Leader of House also, to have discussions with the Hon'ble Chief Minister, explain the mood of the House in the larger interest of the people and in the larger interest of the Tribal Community. దీని గురించి పునరాలోచన చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

(అంతరాయం)

SRI D. SRINIVAS : My advise is, all of a sudden the Minister or the House cannot take any decision. Let them go to the Hon'ble Chief Minister in a proper form and explain.

SRI POTLA NAGESWAR RAO: You adopt a Resolution and sent it to the Government.

MR. CHAIRMAN: You give a notice. I will adopt your Resolution.

---interruption---

శ్రీ దాడి వీరభద్రరావు ః మీరు ఇప్పుడే యాక్షన్ తీసుకోవాలి.

MR CHAIRMAN : Why you have not come so far.

శ్రీ దాడి వీరభద్రరావు ః రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు జరపాలి...

(అంతరాయం)

SRI CHUKKA RAMAIAH: When the House is seized of the issue, why do you refer to the Floor Leaders?

(కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

MR. CHAIRMAN: There is some meeting point. I am exploring that point. That's all. Why don't you agree with me? Have a meeting immediately and you come back to the House with your opinion. You said letters are not circulated….letters will be shown to you. It is a sensitive and important issue too.

---interruption---

SRI C. RAMACHANDRAIAH: Sir, you give us a direction that you are calling for a Floor Leaders' meeting. We are ready for discussions…It is a direction received by the Government of Andhra Pradesh. They have preferred a revision petition. Let's wait till such time, the revision is ordered.

(అంతరాయం)

MR. CHAIRMAN: These things can be discussed in the Floor Leaders' meeting. You please have confidence in the Floor Leaders and you come before the House again.

---interruption---

SRI CHUKKA RAMAIAH: (without mike in the well) Sir, please decide it in the House itself.

శ్రీ బి.మోహన్ రెడ్డి ( మెదక్, ఆదిలాబాద్, నిజామబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా! ఉదయం నుంచి ఈ పరిస్థితి నడుస్తోంది. పెద్దలు శ్రీనివాస్‌గారు కూడా ఒక సలహా ఇచ్చారు. అయితే, ఫ్లోర్ లీడర్లతో ముఖ్యమంత్రిగారి చర్చలు జరిగాయి. వాటివల్ల ఉపయోగం లేదు. గిరిజనుల సంక్షేమం దృష్ట్యా, శాసన పరిషత్తు నుంచి ఒక ఐదారు మంది సభ్యులను ఎంపిక చేసి, ముఖ్యమంత్రిగారితో మాట్లాడమనండి. సభ సజావుగా సాగే విధంగా చూడండి.

(అంతరాయం)

శ్రీ పాలడుగు వెంకటరావు (అసెంబ్లీ ) ః సార్, ఎక్కడో ఒకచోట మీటింగ్ పాయింటు వుండాలని ఛైర్మన్ చెప్పారు. అంటే దానికి అర్థం ఛైర్మన్ గారిని హెడ్ డౌన్ చేయడం మాత్రం కాదు. రికార్డులను జడ్జిమెంటుకు పంపించాలి. లీడర్ ఆఫ్ ద హౌస్ ఏమి చెప్పారు, క్యాటగారికల్‌గా కూర్చుని మాట్లాడడానికి సిద్ధంగా వున్నామన్నారు. We are at it and we are taking into cognizance. We are taking into cognizance and we are not going away from the Government Order. దాని గురించి మాట్లాడదామని అన్నారు.

డాక్టర్ ఎం.గేయానంద్ ః గవర్నమెంట్ ఆర్డర్‌కు వ్యతిరేకంగా వాళ్ళు పోతున్నారు.

(అంతరాయం)

SRI M.V.S.SARMA: (without mike) This is the drama, being played against the interest of Girijans….

శ్రీ సి.రామచంద్రయ్య ః మేము అలా చెప్పలేదు. ఎందుకు మాతో అలా చెప్పించడానికి చూస్తున్నారు. The entire direction is read. We are equally concerned about the rights of the Tribals. Do not try to arrogate everything to yourself. We are equally concerned. The direction is based on the Judgment of Samata case. The Judgment of the Hon'ble Supreme Court has been interpreted in a different way by both the Government of India and the Government of Andhra Pradesh. It is not within the domain of this august House to interpret the Judgment. We have preferred the Revision. Let the Government of India decide it, then, we will follow it.

---Interruption---

SRI M.V.S.SARMA: Let them say Yes or No.

---interruption---

MR. CHAIRMAN: One thing Sir, If you are prepared for Floor Leaders' meeting, it is alright, otherwise, I will have to adjourn the House for the day.

---interruption---

MR.CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(The House then adjourned at 1.19 p.m. to meet again at 10.00 a.m., on Friday the 22nd March, 2013)